పొయ్యితో పోలుస్తారు. పొయ్యిలో పిడకలు పెట్టినా, పుల్లలను పెట్టినా ఆ నిప్పు అన్నింటిని కాల్చేస్తుంది, వద్దని చెప్పదు. అలాగే సంతృప్తి లేనివారు వారికి ఎంత ఇచ్చినా ఇంకా ఏదో కావాలి అనుకొంటారు, వద్దనే తలంపు వారికి ఉండదు. అసలు ఆశ అనే గొయ్యిని ఇంతవరకు పూడ్చినవాడు ఎవడూ లేడు. మీరు పది బళ్ళు మట్టి తెచ్చి పూడ్చేద్దాము అంటే అసలు పూడే గొయ్యి కాదు అది. మనకు తెలిసినా, తెలియకపోయినా ప్రతీ సంఘటన కూడా ఈశ్వర సంకల్పం ప్రకారం నడుస్తోంది. అలా ఊరికే అనుకొంటే సరిపోదు, అది మనకు అర్థమవ్వాలి, అది అర్థమైతే అశాంతి నశిస్తుంది. అర్థమవ్వకపోయినా జరిగేది అదే కాని మనకు అశాంతి నశించదు. మన శరీరానికి వచ్చే రోగాలు భరించగలము కాని అశాంతిని భరించలేము.

నీకు నచ్చిన మార్గంలో ప్రయాణం చెయ్యి, అందులో సిన్సియర్‌గా చెయ్యి, కపటం పనికిరాదు, నాకు ఏవో సంకల్పాలు, ఆలోచనలు వస్తున్నాయి. నా సంకల్పాలు నెరవేరనక్కరలేదు, నీ సంకల్పమే నెరవేరాలి అనుకొని చెయ్యి. కృష్ణుడు శరీరం విడిచిపెట్టాక ఆ మరణవార్త అన్నగారికి అర్జునుడు వచ్చి చెపుతాడు. అప్పుడు దేవుడు చనిపోయాడు అని చెప్పలేదు, మన అమ్మ చనిపోయింది అని చెపుతాడు. అంటే అమ్మ బిడ్డలను ఎలా చూస్తుందో అలాగ స్వామివారు జీవితం పొడుగునా మనలను చూసారు అని. భగవంతుడితో వారికి ఉన్న స్నేహం వలన వారు అదృష్టవంతులు. అర్జునుడు మనకు గుర్తుకు వచ్చేటప్పటికి మనం గుర్తుపెట్టుకోవలసింది స్నేహభక్తి. కృష్ణుడితో ఎంత స్నేహంగా ఉన్నా ఆ శరీరమే ఆయన అనుకొనేవాడు, మాయ అలా వచ్చేసేది. విశ్వరూపదర్శనం అయ్యాక ఆయన మనలాంటివాడు కాదు, మనకోసం శరీరం ధరించి వచ్చాడు, కరుణవలన మనలో ఒకడిగా ఉండి, మనతో మాట్లాడుతూ, మనలను ఉన్నత శిఖరాలకు తీసుకొనిపోవటానికి ప్రయత్నం చేసాడు. వాడు గోవిందుడు. ఆయన మీద భక్తి లేకుండా మనం భగవద్గీత చదివినా ఆ శాస్త్రం తన హృదయాన్ని మనకు ఇవ్వదు. రామకృష్ణ పరమహంసగారు గొప్పపండితుడుకాదు. ఆయన చెప్పే మాటలో కపటం లేదు. ఎవరైనా ఎక్కువగా తింటూ ఉంటే మనం వద్దని చెప్పము. అలా చెపితేవారు ఏమనుకొంటారో అని మనం చెప్పము. ఆయనకు ఎంత కపటం లేదు అంటే శారదామాత ఎవరికైనా ఎక్కువగా వడ్డిస్తూ ఉంటే వారి జీర్ణశక్తి చూసి వడ్డించు అని చెప్పేవారు అంటే వారు తినకూడదు అని కాదు, వారి ఆరోగ్యం పాడవ్వకూడదు. కపటం ఉన్న మనిషి అలా అనలేడు. ఆయనలో ఎక్కడా కపటం లేదు కాబట్టి అలా చెప్పేవారు. మనకు జీవలక్షణాలు అంటే ఇష్టం. కాని భగవాన్ ఏమనేవారు అంటే ఈ జీవలక్షణాలను మీరు ఎలా భరిస్తున్నారు అనేవారు.







ఓం నమో భగవతే శ్రీ రమణాయ

# రమణ భాస్కర

వ్యవస్థాపక సంపాదకులు : **బి.వి.ఎల్.ఎన్.రాజు**



**సంపుటి : 13** **సంచిక : 04** **డిసెంబర్ 2007**

**రమణ భాస్కర**
ఆధ్యాత్మిక మాస పత్రిక
**పేజీలు : 32**
గౌరవ సంపాదకులు
శ్రీమతి P.H.V. సత్యవతి (హైమ)

**చందా**
సంవత్సర చందా:రూ॥150/-
విడి ప్రతి : రూ॥ 10/-

చిరునామా
**రమణ భాస్కర**
శ్రీ రమణ క్షేత్రం,
జిన్నూరు - 534 265
ప॥గో॥ జిల్లా, ఆం॥ప్ర॥

పబ్లిషర్
సద్గురు శ్రీ నాన్నగారు
శ్రీ రమణ క్షేత్రం
జిన్నూరు - 534 265
☎ 08814 - 224747
9247104551

**ఈ సంచికలో....**

శృంగవృక్షం ......... 18-10-07
జిన్నూరు ............ 01-11-07
బూరుగుపల్లి ....... 20-10-07

ప్రింటర్
శ్రీ భవాని ఆఫ్‌సెట్ ప్రింటర్స్
(దుడే శ్రీను) ఎస్.వి.ఆర్.కాంప్లెక్స్,
పాలకొల్లు, 9848716747

## భగవాన్ శ్రీ రమణగురువు

ఆధునిక కాలంలో భూమిపై భగవాన్ శ్రీ రమణమహర్షి ఆవిర్భావం ఓ వినూత్న అధ్యాయం. భగవాన్ శ్రీ రమణమహర్షి ది॥ 30-12-1879న తిరుచ్చుళి గ్రామములో దేహాన్ని ధరించి, పదహారవ సంవత్సరములో స్వస్వరూపానుభూతి ద్వారా అనంత అద్వయ బ్రహ్మమే తానైనారు. పిమ్మట జీవన్ముక్తునిగా 54 సంవత్సరములు అరుణాచలంలో అతిసామాన్యునిగా జీవించి, వారి దివ్యబోధ, సమక్షము ద్వారా మానవాళిని జాగృతులను చేసి, ఆధ్యాత్మిక జగత్తులో చెరగని ముద్ర వేసారు. సాటి జీవుల పట్ల ప్రేమ, కరుణ, దయ, సమత్వము చూపుటలో వారి జీవితమే ఆదర్శము. అమృతస్వరూపుడు, శాంతిప్రదాత అయిన భగవాన్ శ్రీ రమణమహర్షి అజ్ఞానాంధకారాన్ని తొలగించి, జ్ఞాన ప్రకాశాన్నిచ్చే మణిదీపము. “నీవెవరివో తెలుసుకో?” అన్న తత్త్వసార వాక్య బోధ ద్వారా వ్యక్తికి పరమాత్మకు మధ్య అభేదత్వాన్ని ఆవిష్కరించారు. దేహాత్మబుద్ధి నశించుట ద్వారా ‘ఆత్మ’ అనుభవంలోకి వస్తే పరమశాంతే స్వరూపంగా భాసిస్తుంది. అట్టి ‘దేహాత్మబుద్ధిని’ పటాపంచలు చేసి స్వస్వరూప ఎరుకలోకి మేల్కొలిపే పరమ గురువు భగవాన్ శ్రీ రమణమహర్షి. అట్టి గురువుకు శరణాగతి చెందితే నిశ్చింతగా ఉండవచ్చు. ముముక్షువుల పాలిటి కల్పవృక్షమై అమరత్వం వైపుకు నడిపించే వారధి భగవాన్ శ్రీరమణమహర్షి. అట్టి మహాగురువు జయంతి సందర్భంగా భక్తిపూర్వకంగా స్మరించుకొని, వారి బోధకు పునరంకితమై, తద్వారా అంతిమ సత్యంలోనికి మేల్కొనుట ద్వారా మాత్రమే గురు ఋణము తీర్చుకొనగలము.

**చావలి సూర్యనారాయణమూర్తి, టీచర్, అమలాపురం**

Visit us @ www.srinannagaru.com

**సద్గురువు శ్రీ నాన్నగారి ప్రవచనాల సారమైన "అమృతవాక్కులు - మనస్సును శాంతింపచేసే సాధన" అను పుస్తకముపై దిll 09-11-2007న ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఆంగ్ల దినపత్రికలో ప్రచురింపబడిన అంబికా ఉదయ్‌నారాయణన్ సమీక్షకు ఆంధ్రానువాదము**

శాంతిమయ జీవనానికి మార్గదర్శి - నిరాడంబరత, సాధుస్వభావము మరియు దివ్య మౌనమునకు ప్రతిరూపమై, భక్తులచే అత్యంత ప్రియముగా "నాన్నగారు" అని పిలవబడే పశ్చిమగోదావరి జిల్లా జిన్నూరు వాస్తవ్యులు శ్రీ భూపతిరాజు వెంకటలక్ష్మీనరసింహరాజుగారు గత నలుబది సంవత్సరములుగా భగవాన్ శ్రీ రమణమహర్షి తత్త్వబోధను వ్యాప్తి చేస్తున్నారు.

నేటి కాలంలో సర్వసామాన్యంగా ఇంట బయట ఎదురయ్యే మానసిక ఒత్తిడి, ఉద్వేగాలు, కోపము మున్నగు మనోవికారాలకు మన ప్రాణశక్తిని, ఆలోచనాశక్తిని ఫణంగా పెట్టవలసివస్తోంది. తత్ఫలితంగా మనకు ఎదురయ్యే పరిస్థితుల పట్ల విశ్లేషణా శక్తిని, జీవితం పట్ల సరియైన అవగాహనను కోల్పోతున్నాము. ఇట్టి తరుణంలో వెలువడిన "అమృతవాక్కులు - మనస్సును శాంతింపచేసే సాధన" అను పుస్తకము విపత్కర పరిస్థితులను అధిగమించడానికి మార్గదర్శిగా ఉపయోగపడుతుంది. వివిధ ప్రాంతాలలో శ్రీనాన్నగారి ప్రవచనాల సారసంగ్రహమైన ఈ పుస్తకము ఆధ్యాత్మిక సందేహ నివృత్తి గావించి శాంతిమయ జీవనాన్ని గడపడానికి సహకరిస్తుంది.

ఆనందంగా జీవించడానికి పోరాటధోరణికన్నా, రాజీధోరణియే మంచిదని మానవ శరీరాన్ని ఒక ఉదాహరణగా సూచించుట జరిగినది. నిరంతరం దృశ్యాలను చూచేకళ్ళు, విషయపరమైన శబ్దాలను వినుటకు అలవాటుపడిన చెవులు, అట్లే విషయచింతనకు అలవాటు పడిన మనస్సు, వాటి అలవాట్లు నుండి బయటపడలేవు, అట్టి తరుణంలో మనస్సుతో యుద్ధానికి దిగేకన్నా దానిని లాలించి, మంచి పనులను అప్పగించి, పవిత్రతను గురించి బోధించుట ద్వారా మనస్సును సమాధానపరచవచ్చును. ఇట్లు అభ్యాసం చెయ్యగా కొంత కాలమునకు అపారమైన ఆనందం సొంతం అవుతుంది.

వర్షాకాలములో సముద్రములో ఎక్కువగా నీరు వచ్చి చేరినా, అట్లే వేసవి కాలములో అసలు నీరు వచ్చి చేరకపోయినా సముద్రం ఎట్టి కలత లేక నిశ్చలంగా ఉండునట్లు, జీవితంలో ఎటువంటి పరిస్థితులు ఎదురైనా మనోనిబ్బరాన్ని కోల్పోకూడదు. సత్సంగం, సత్పురుషసాంగత్యం గురించి విశేషించి చెప్పడమైనది. మహాత్ములు వారి సమక్షము, బోధ మరియు చేతల







పరామర్శించటానికి వెళ్లినవారు అంటారు, ఆయనే శాంతిగా ఉంటే ఇంక వీరు ఏమి అంటారు. అలా చూడటానికి వెళ్లిన వారిలో ఒకరు తిలక్‌గారితో ఏమన్నారు అంటే మీ మనవడు చనిపోతే మీరు శాంతిగా ఉన్నారు, మీలో ఏమీ బాధ కనబడటం లేదు, వచ్చిన వారికి సిగ్గేస్తోంది అన్నాడు. అప్పుడు తిలక్‌గారు ఏమిచెప్పారు అంటే పూనాలో ఇప్పటివరకు మసూచికం వచ్చి వందమంది దాకా చనిపోయారు, అందులో మా మనవడు ఒకడు. మా మనవడు ఒక్కడేనా మిగతా తొంభై తొమ్మిదిమంది మనుషులు కాదా అని అడిగారు. ఇంక ఆయనకు దుఃఖం ఏమిటి? ఎందుచేతనంటే వారు భగవద్గీతను ఆశ్రయించి ఉన్నారు. మనవడు బతికి ఉన్నప్పుడు ఎలా ఉన్నారో, వాడు చనిపోయిన తరువాత కూడా తిలక్‌గారు అలాగే ఉన్నారు. మమకారం లేని మనిషి వాడు కుటుంబంలో ఉన్నా సన్యాసితో సమానం. మమకారం ఉన్నవాడు ఇంటిలో నుండి పారిపోయి, కాషాయ బట్టలు వేసుకొన్నా వాడు సన్యాసి కాదు. గాంధీగారు శరీరం విడిచిపెట్టేటప్పుడు హేరామ్, హేరామ్ అన్నారు. అందుచేత ఆయన మహాత్ముడు అయ్యాడు. ఇప్పుడు మనం ఎలా ఉన్నాము అంటే నోరామ్, నోరామ్ అంటున్నాము, ఇంక మనకు జ్ఞానం ఏమిటి?

మీరు మంచివారు అనుకోండి, మేము మంచివారము, మేము మంచివారము అనుకొంటున్నారు అనుకోండి లేకపోతే మీకు డబ్బు ఉంది అనుకోండి మాకు డబ్బు ఉంది, మాకు డబ్బు ఉంది అనుకొంటున్నారు అనుకోండి, దానిని అతిశయం అంటారు, పైకి అక్కరలేదు, మనస్సులో అనుకొన్నా అది అతిశయం. దాని వలన బయట వారికి ఏమీ నష్టం లేదు, మీకు దేహాభిమానం పెరిగిపోతుంది, చివరకు శాంతికి, జ్ఞానానికి దూరమవుతారు. బతికి ఉండగా అశాంతి, మరణించిన తరువాత నరకం. సందర్భం లేకుండా ఇతరుల మనసుల్ని నొప్పించేలాగ మాట్లాడుతూ ఉంటే దాని వలన కూడా నరకానికి వెళతాము. శారీరకంగా మనం వారిని హింసపెట్టకపోయినా మానసికంగా హింసపెడుతున్నాము కాబట్టి అది నరకానికి తీసుకొని వెళుతుంది. మనం ఇతరులతో మాట్లాడేటప్పుడు సాధ్యమైనంతవరకు వారి మనస్సును నొప్పించకుండా వారికి హితంగా చెప్పాలి, ప్రియంగా చెప్పాలి. అలా చెప్పటం చెప్పేవాడి శ్రేయస్సుకు మంచిది, వినేవాడి శ్రేయస్సుకు మంచిది, అది ఉభయతారకం. ఏ స్థాయిలో చెపితే వారికి అర్థమవుతుందో ఆ స్థాయికి దిగి చెప్పాలి అంతేగాని మీ పాండిత్యం అంతా అక్కడ చూపించకూడదు. నిజమైన భక్తుడు వాడికి భగవంతుడు ఏది అనుగ్రహిస్తే అది, ఎంతవరకు అనుగ్రహిస్తే అంతవరకు పూర్తిగా సంతృప్తి అయి ఉంటాడు. సంతృప్తి లేనివారిని

స్వాధీనం చెయ్యి అని భగవంతుడు చెపుతున్నాడు మన మనస్సును ఆయనకు స్వాధీనం చేస్తే ఈ నక్షత్రాలు మనలను ఏమి చేస్తాయి. స్వాధీనం చెయ్యలేకపోతున్నాము కాబట్టి, ఆ నక్షత్రాల గొడవలో ఉంటున్నాము కాబట్టి అవి మనలను ఆడిస్తున్నాయి, అదీ రహస్యం. ఎవడైతే తన మనస్సును, బుద్ధిని భగవంతుడికి స్వాధీనం చేసాడో వాడు ప్రకృతిని దాటతాడు, అంటే ఈ నక్షత్రాలను, ఖగోళాల్ని దాటివెళతాడు, వాడు బ్రాహ్మీస్థితిని పొందుతాడు.

భగవంతుడు చెప్పిన మాటలను ఏదో ముచ్చటకోసం, వేళాకోళంగా చదువుతున్నాము. భగవద్గీత చదివేటప్పుడు కూడా మనకు కృష్ణుడి మీద గౌరవం లేదు, భగవంతుడు ఉన్నాడనే విశ్వాసం లేదు, ఇంక ఆయన చెప్పిన మాటలు మనకు ఎలా అర్థమవుతాయి. భగవద్గీత చెప్పేవారు కూడా కృష్ణుడిమీద గౌరవం కలగనివ్వరు, ఆ చెప్పేవాడిమీద గౌరవం కలగాలని వాడు చూస్తాడు. ఇదే మాయ. భగవంతుడిని వదిలేసి వాడి మీద గౌరవం కలగాలని చెపితే అది భగవంతుడిని అగౌరవపరచినట్లే. భగవంతుడి మీద గౌరవం లేనప్పుడు, గోవిందుడి పాదాల దగ్గర రెండు పుష్పాలు పెట్టాలి అనే బుద్ధి నీకు లేనప్పుడు గీత చదివితే మటుకు ప్రయోజనం ఏముంది? ఏదో భగవద్గీత పది రోజులు చెప్పాము అంటే కనీసం ఆ విన్న వారిలో ఒకరికైనా భగవంతుడిమీద ప్రేమ కలుగుతోందా, భక్తి కలుగుతోందా? ప్రేమ కలుగకపోతే ఎందుకు చెప్పినట్లు? బడిలో పుస్తకాలు చదివినట్లు ఆ శ్లోకాలు చదవటం, వాటిని నేర్చుకొందాము అనుకోవటం, ఇదే గొడవ, ఇలా ఉంటే ఎలా కుదురుతుంది. అది బ్రహ్మవిద్య, నిజమైన శరణాగతి పొందినవాడికి వ్యక్తిగతమైన కోరికలు ఏమీ ఉండవు. అయితే కోరికలు ఏమీ ఉండవు కాబట్టి ఏమి జరుగదు అని కాదు. భగవంతుడు ఏది ఇస్తే అది ప్రసాదం కింద తీసుకొంటాడు, ఎక్కువ వస్తే సంతోషం ఉండదు, తక్కువ వస్తే దుఃఖం ఉండదు. ప్రారబ్ధాన్ని బట్టి ఏది వస్తే దానిని ప్రసాదంగా స్వీకరిస్తాడు కాబట్టి వాడికి గర్వం కూడా రాదు. మీకు పరిస్థితులు బాగున్నా, బాగాలేకపోయినా అన్నీ ప్రకృతి గొడవలే. భక్తి కూడా అంత సామాన్యం కాదు, మీరు అనుకొన్నంత తేలిక కాదు. మీరు పూర్వజన్మలలో సత్కర్మ చేసి ఉంటే, సబ్జక్టు ఎంతో శ్రవణం చేస్తే, మంచి సహవాసాలు చేసి ఉంటే ఇవన్నీ కలిపితే మీకు భక్తి వస్తుంది. మీరు నామం స్మరించుకొంటున్నారు అనుకోండి అలా స్మరించగా స్మరించగా ఆ స్మరించే మనస్సు బ్రహ్మాకారం చెందుతుంది.

పూనాలో ఒకసారి మసూచికం వ్యాధి వచ్చి తిలక్‌గారి మనవడు ఒకడు చనిపోయాడు. ఆయన రాజకీయ నాయకుడు కదా చాలామంది పరామర్శించటానికి వెళ్ళేవారు. ఆయన శాంతిగానే ఉన్నారు. ఆయన బాధపడుతూ ఉంటే ఊరుకోండి, ఊరుకోండి అని







ద్వారా మనలను పునీతులను చేస్తారు. వారి బోధను ఆచరణలో పెడితే ఉపశమనము చేకూరుతుంది. ఉపాధ్యాయుడు బోధిస్తాడు, కాని ఆచార్యుడు బోధించి, తాను బోధించిన దానిని ఆచరించి, ఇతరులచేత ఆచరింపజేస్తాడు.

లోగడ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆంగ్లశాఖాధిపతిగా పనిచేసిన ఆచార్య శివరామకృష్ణగారిచే తెలుగు నుండి ఆంగ్లములోనికి అనువదింపబడి, పదకొండు అధ్యాయములు కలిగిన ఈ పుస్తకము ముఖ్యముగా అహంకారాన్ని ఎట్లు జయించాలో, భగవంతుని పట్ల షరతులు లేని ప్రేమను ఎలా కలిగియుండాలో, సామాన్యులకు అందుబాటులో ఉండే శైలిలో వ్రాయబడినది. శ్రీనాన్నగారి దివ్య సమక్షములో విదేశీయ భక్తులు పొందిన మధురానుభూతులు పొందుపరచబడినవి. ఆధ్యాత్మిక మార్గమును అనుసరించేవారికి ఈ పుస్తకము అత్యంత ఉపయోగకారి.

**అనువాదము : చావలి సూర్యనారాయణమూర్తి, టీచర్, అమలాపురం**

## ప్రేరకుడు కర్త - కర్త ఎన్నడూ కరణము కాదు

"శ్రుతి" అంటోంది "ఇంద్రియములను కరణములు (పనిముట్లు) అని, నీవు ఇంద్రియములు కావు నీవు వాటికంటే భిన్నుడవై వాటిని విషయ సుఖములకై ప్రేరేపింతువని" అంది. ఎడ్లు బరువులను లాగును కాని ఆ పదార్థములను అనుభవించునది యజమాని అలాగే నేత్రములు కేవలం రూపాలను చూస్తాయి అవి గోళాలు సుఖదుఃఖాలను అనుభవించునది జీవుడే ఆత్మకు ఏ క్షోభ లేదు. గుఱ్ఱము మడుగులో దిగబడినా సేనాధిపతికి హాని లేదు. మన మనస్సును ఇలా మందలించుకోవాలి "ఈ కంటితో కుటుంబ సభ్యుల సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ ఉంటావు వారు క్షణంలో కనిపించి మాయమౌతారు, ఈ పనులకు నీకు కొంచెం కూడా సంతోషం కలగటం లేదు. ఎవరి ప్రేరితముతో వివిధ విషయాకార వృత్తులతో తగులుకొని వ్యర్థంగా దహించ బడుతున్నావో నాకు తెలుసు, నిండా దేహాత్మభావనతో మునిగి కీలుబొమ్మలా ఉండేవారినే నీవు ఆడిస్తావు. ప్రతిఘటన లేనిచోట నీ గొప్పదనము ఏముంది? అద్వితీయుడనైన కర్త అయిన ఈశ్వరుడను, నన్ను బందిస్తే అప్పుడు నీ బలం. కర్త లేకున్న పనిముట్లకు శక్తి ఎక్కడిది. జడమైన ఇంద్రియములు చైతన్య సన్నిధిలో చలిస్తున్నాయి. ఆ చైతన్యమే తానుగా తెలుసుకొన్న జ్ఞానిని ఈ కర్మలు ఏవిధంగా బంధిస్తాయి" అని. జె.కె.తో ఒకరు "మీ మనస్సును మీరు ఉపయోగించరా?" అంటే "అవసరమైనప్పుడు వాడుకొంటాను" అన్నారు. మనం మన సంస్కారాలు ప్రేరణ చేయబడిన స్థితిలో ఆలోచిస్తాము,

కోరుతాము తదనుగుణంగా ఇంద్రియాలను వినియోగించుకొని నిస్సహాయంగా జీవిస్తాము. స్వేచ్ఛలేదు, సూర్యుని వేడికి నీరు ఆవిరిగా మారి మేఘాలగా ఏర్పడి వర్షిస్తాయి. ఆ నీరు సూర్యుని తడపజాలదు. అలాగని సూర్యుడు వర్షం కురిపించడని అనగలమా? సూర్యుడు లేకుండా వర్షాలు పడజాలవు అదేవిధంగా జ్ఞాని సన్నిధిలో శరీరం పనిచేస్తున్నా అతనిని ఏమీ స్పృశించజాలవు. అతడు శరీరంలో లేడు. శరీరమే అతని(చైతన్యం)లో ఉంది. ఆయన మనవలె ప్రపంచాన్ని చూస్తూ ఉన్నా ఆయన ప్రపంచానికి చెందినవాడు కాడు కేవలం అతిథి మాత్రమే. భగవాన్ అన్నారు "సినిమా ప్రొజక్టరులో బల్బు, ఫిలిమ్, తెర వల్ల ఎలా దృశ్యాలు కనబడతాయో ఫిలిం పూర్తి అయితే తెల్లని తెర ఒక్కటే మిగులుతుంది. అలాగే మనస్సులోని కర్మ సంస్కారాలు ఈషన్మాత్రంగా లేకుండా పూర్తి అయితే ఆత్మగా ఉంటాము. భగవాన్ అన్నారు "ధ్యానించకు ఊరికే ఉండు నేను ఉన్నానని భావించకు" అని. ఈ అద్భుత వాక్యం అర్థమైతే ఈ "క్లూ"ని తెలుసుకొంటే సాధన పేరు మీద పడే శ్రమను కూకటి వేరుతో తొలగించి శాంతిని పొందుతాము.

**సాగిరాజు రామకృష్ణంరాజు, అర్థవరం**

**గమనిక:** దిll 05-11-2007 సంచికలో "అన్నీ మర్చిపో ఆత్మను మాత్రం కోరుకో పూర్ణకాముడు అవుతావు" అన్న వ్యాసములో **'నిరాకారముగల ఆత్మను'** అనే బదులు **'వికారం గల ఆత్మను'** అని అచ్చులో పొరపాటు జరిగింది పాఠకులు గమనించగలరు.

## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 18-10-2007, శృంగవృక్షం)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

బెంగాల్‌లో దసరా పండుగ చాలా బాగా చేస్తారు. బెంగాల్‌లో భగవంతుడిని ఎక్కువగా అమ్మవారి రూపంలో ఆరాధిస్తారు. కాకినాడలో ఒక డాక్టరుగారు ఉన్నారు. ఆయన దేవీనవరాత్రులు చాలా నిష్టగా చేస్తారు, అగ్నితో సంబంధం ఉన్న పదార్థాలు తినరు. ఆ తొమ్మిది రోజులు నిష్టగా భగవంతుడిని పూజించటం వలన దశమిరోజున అమ్మవారి దయవలన, శక్తివలన దశమహాపాపాలు పోతాయి అంటే దశేంద్రియాలతోటి చేసిన పాపాలు పోతాయి అని ఆ డాక్టరుగారు అంటూ ఉంటారు. పురాణాలలో చెప్పిన కథ ఏమిటి అంటే మహిషుడు అనే రాక్షసుడు ఉండేవాడు. వాడు తపస్సు చేసి ఏ పురుషుడిద్వారా నేను చనిపోకూడదు అని బ్రహ్మదేవుని దగ్గర వరం పొందాడు అంటే స్త్రీలు ఏమీ చేయలేరని అనుకొన్నాడు. ఆ







నడుస్తోంది. ఈ ఒక్క వాక్యం అర్థం చేసుకొంటే చాలు. మనం ఎన్ని హాస్పటల్స్‌కు తిరిగినా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవటానికే కదా అలాగే మనం జపాలు చేసినా, ధ్యానాలు చేసినా, గుడులుచుట్టూ తిరిగినా, ఎన్ని ఆధ్యాత్మిక సాధనలు చేసినా లోపల ఉన్న జీవుడిని పవిత్రం చేసుకోవటానికే ఇవి అన్నీ కూడా. సమాజం తెలివి తక్కువ వారిని వదిలేస్తుంది. ఏదో మనస్సులో దెబ్బతిని వారు అలా అయిపోయారు. వారు మనకు పనికిరారు కదా అని మనం వారిని వదిలేస్తాము కాని అటువంటి వారిని ప్రేమగా చూడటం వలన కూడా ఈశ్వరుని దయ మీకు కలుగుతుంది. పిచ్చాసుపత్రిలో ఉన్న వారినే మనం పిచ్చివారు అనుకొంటాము గాని మామూలుగా నూటికి ఎనభైమంది మనుషులు పిచ్చివారే. ఎందుచేతనంటే చాలామందికి కారణం లేకుండా కోపం వస్తుంది, కారణం లేకుండా తిడుతూ ఉంటారు, కారణం లేకుండా ద్వేషిస్తారు. ఇవన్నీ పిచ్చి లక్షణాలు. అందరిలోను ఉన్నది భగవంతుడే అయినప్పుడు ఎవరిని ద్వేషిస్తారు.

ఎన్ని దేశాలు తిరిగి ఎంత విద్య సంపాదించినా, ఎంత ధనం సంపాదించినా వాటి వలన అర్థకామములు అనుభవిస్తున్నావు తప్ప నువ్వు ఏమైనా బాగుపడ్డావా అన్నాడు ప్రహ్లాదుడు. హిరణ్యకశపుడు ప్రహ్లాదుడిని అనేక కష్టాలు పెడతాడు. చివరకు విసుగు వచ్చి ఇన్ని కష్టాలు పెట్టినా నువ్వు అలా నవ్వుతూ ఉన్నావు ఏమిటి? నీకు బాధ కలగటం లేదా అని హిరణ్యకశపుడు అడిగాడు. నారాయణ స్మరణ వలన అలా ఉండగలుగుతున్నాను, నారాయణ స్మరణ వలన అన్నింటినీ తట్టుకోగలుగుతున్నాను కాని లేకపోతే తట్టుకోగలనా? ఆ బలం ఇచ్చినవాడు, శక్తిని ఇచ్చినవాడు నారాయణుడే అన్నాడు ప్రహ్లాదుడు. ద్వైతప్రపంచంలో అద్వైతానుభవంతో ఇలా ఉండటానికి కారణం నారాయణస్మరణ అన్నాడు. పంచదార నీటిలో కరిగిపోతే ఇంక పంచదార కనబడదు, అలాగే జ్ఞానికి ఈ ప్రపంచం అంతా బ్రహ్మంలో కరిగిపోతుంది, ఇంక ప్రపంచం వాడిని బంధించదు. స్వప్నంలో నీకు విరోధులు కనిపిస్తారు, స్నేహితులు కనిపిస్తారు, అనేక గొడవలు కనిపిస్తున్నాయి. వీటిని నీ మనస్సే కల్పిస్తోంది, మరల వీటిని చూసేదెవరు అంటే మనస్సే చూస్తోంది. ఈ జాగ్రదవస్థ కూడా అంతే. ప్రపంచంలోని గొడవలను కల్పించేది నీ మనస్సే, ఆ గొడవలను చూసేది నీ మనస్సే, వాటిని చూసి సంతోషించేది, కృంగిపోయేది కూడా నీ మనస్సే. అసలు సత్యానికి ఈ గొడవలకు ఏమీ సంబంధం లేదు. ఈశ్వరుడిపట్ల శరణాగతి పొందినవాడికి ఒకవేళ ఏదైనా దుఃఖం ఉన్నా ఆ దుఃఖం అంతా ఆనందంగా మారిపోతుంది. నక్షత్రాలు, గ్రహాలు అన్నీ భగవంతుడి కంట్రోలులో ఉంటాయి. మనం ఆయన పాదాలను ఆశ్రయించినప్పుడు అవి మనలను ఏమీ చేసేది లేదు. నీ మనస్సును నాకు

ఉంటే నీకు తలంపులు ఆగిపోతాయి, సంకల్పాలు ఆగిపోతాయి. అనుకొనేది నీ సంకల్పం, జరిగేది ఈశ్వరసంకల్పం.

చదివితే ఏమి వస్తుంది, వింటే ఏమి వస్తుంది అని కొంతమంది అంటారు. మనకు చదివినా ఏమీరావటం లేదు, విన్నా ఏమీ రావటం లేదు. ఇంక చదవనప్పుడు, విన్నప్పుడు ఏమి వస్తుంది ఇవన్నీ అసందర్భపుమాటలు, అజ్ఞానం మాటలు. శ్రవణ మననములు అవసరం అని భగవంతుడు చెపుతున్నాడు కదా. శ్రవణం చేసి, దానిని మననం చేస్తూ ఉంటే నీ మనస్సులో ఉన్న విషం అంతా బయటకు కక్కిస్తాడు. ఇద్దరు శిష్యులు గురువుగారి దగ్గర పాఠాలు నేర్చుకొంటున్నారు. ఒక శిష్యుడు గురువుగారితో ఏమన్నాడు అంటే వినటం ఇద్దరం వింటున్నాము. కాని వాడు బాగుపడినట్లు కనిపిస్తోంది, వాడి మొఖంలో తేజస్సు కనిపిస్తోంది ఏమిటి అని అడిగాడు. గురువుగారు ఏమని చెప్పారు అంటే వినటం ఇద్దరూ బాగానే వింటున్నారు. కాని ఒక తేడా ఉంది. వాడు ఇంటికి వెళ్లి మననం చేస్తున్నాడు. నువ్వు మననం చేయటం లేదు. మననం చేయటం వలన వాడి మొఖంలో తేజస్సు కనబడుతోంది. నువ్వు ఇక్కడ విన్న వెంటనే మరిచిపోయివెళ్లిపోతున్నావు, అందువలన నీ మొఖంలో తేజస్సు కనబడటం లేదు అని చెప్పాడు. సామెత ఏమి చెపుతారు అంటే పులి ఎంత బలంగా ఉన్నా దానికి రోగం పట్టుకొంది అనుకోండి ఆ రోజుకారోజు కృంగిపోయి కృశించిపోతుంది. మీరు ధనవంతులైనా, ఆరోగ్యవంతులైనా సజ్జక్షు వదిలేసి, శ్రవణ మననాలు వదిలేసి ఏదో కారణంవలన లోకవిషయాలు కల్పించుకొని బెంగపెట్టుకొంటే బలమైన పులి అయినా రోగం వస్తే ఎలాకృశించిపోతుందో మీరు కూడా అలాగ కృశించిపోయి, వల్లకాటికి పోతారు అని చెపుతున్నారు.

చావు పుట్టుకలతో సహా అంతా ఈశ్వరసంకల్పంతో నడుస్తోంది అని నీకు అర్థమైనప్పుడు, అది నీ బుద్ధికి పట్టినప్పుడు మీరు దేనిని చూసి సంతోషిస్తారు, దేనిని చూసి దుఃఖపడతారు. నీకు దుఃఖంతోటి, సంతోషంతోటి పని ఏముంది. భగవంతుడు అలా నియమించాడు అని నీకు అర్థమైనప్పుడు నువ్వు గర్వపడటానికి కాని, అవమానపడటానికి కాని కారణం లేదు. ఇవి అన్నీ కూడా జీవకోటి మీద ప్రేమతో చెప్పిన మాటలు, చెప్పాలని చెప్పటంకాదు చెప్పకుండా ఉండలేక చెప్పటం. ఈ సృష్టిలో ఉన్న సంపద అంతా భగవంతుడిదే అయితే మన ప్రారబ్ధాన్ని బట్టి మనకు కొంత కేటాయిస్తాడు, అంతేగాని యజమాని ఆయనే. ఇంక దేనిని చూసి సంతోషిస్తావు, దేనికోసం బెంగపెట్టుకొంటావు. ఒకవేళ నీవు సంతోషిస్తూ ఉంటే, దుఃఖపడుతూ ఉంటే నీకు తెలియకపోవటం వలన అలా చేస్తున్నావు. ఈ సృష్టి అంతా కూడా ఈశ్వర సంకల్పంతోనే







వరం చూసుకొని, తన బలం చూసుకొని మహిషుడు దేవతలను, మనుషులను బాధలు పెట్టేవాడు. మనకు డబ్బు బలం ఉండవచ్చు, చదువు బలం ఉండవచ్చు, కండబలం ఉండవచ్చు. ఇలా బలం ఉందని ఇతరులను పీడించకూడదు. కాని మహిషుడు దేవతలను, మనుషులను పీడించేవాడు. అప్పుడు దేవతలు అమ్మవారిని ప్రార్థిస్తే ఆమె దుర్గరూపంలో వచ్చి తొమ్మిదిరోజులు మహిషుడితో యుద్ధం చేసి పదవరోజున వాడిని సంహరించి విజయం సాధించింది. అందుచేత దీనికి విజయదశమి అనేపేరు వచ్చింది. మనం దేవిని ఆరాధించేటప్పుడు గౌరవంగా ఆరాధించాలి. మన పురాణాలలో దేవీభాగవతం ఒకటి. కొంతమంది ఈ పదిరోజులు దేవీభాగవతాన్ని పారాయణ చేస్తారు, ఇందులో అంతా అమ్మవారి గురించే ఉంటుంది. రామకృష్ణపరమహంసగారు ఏమని చెప్పారు అంటే మనకు తండ్రికంటే తల్లి దగ్గర చనువు ఎక్కువగా ఉంటుంది. తండ్రితో చెప్పలేని మాటలు కూడా తల్లికి చెపుతారు. అందుచేత భగవంతుడిని తల్లిరూపంలో ఆరాధించటం వలన ఎక్కువ చనువు ఏర్పడుతుంది అని చెప్పారు. అయితే మీ ప్రీతినిబట్టి మీరు ఆరాధించుకోవచ్చు. అది కూడా మన ఇష్టం కాదు, జన్మాంతరంలో భగవంతుడి అవతారాలలో ఏ అవతారాన్ని మనం ఎక్కువగా ఆరాధించామో, ఆ అవతారం మీద మనకు ఇష్టం కలుగుతుంది, ఆ రూపం మీద నామం మీద మనకు ఆకర్షణ కలుగుతుంది, దానిమీద మన మనస్సు నిలబడుతుంది. అయితే ఏ రూపాన్ని ఆరాధించినా, ఏ నామాన్ని స్మరించినా ఒక్కటే. సౌందర్యలహరిలో వాస్తవం, వాస్తవం అని వస్తుంది, వాస్తవం అంటే నిజం అని. ఉన్నది ఒక్కటే వస్తువు, అది ఒక్కటే నిజం.

ఈ జీవకోటి, మన కళ్లకు కనిపిస్తున్న ప్రపంచం, మనం గుడిలో పూజించే దేవుడు ఇవన్నీ పరమాత్మ యొక్క రూపాలే తప్పించి, పరమాత్మకు భిన్నంగా ఏమీ లేదు. మీరు ఎవరికైనా అపకారం చేసారు అనుకోండి అది భగవంతుడికి అపకారం చేసినట్లే. మీరు ఎవరికైనా ఉపకారం చేస్తే అది భగవంతుడికి ఉపకారం చేసినట్లే. మన వలన దమ్మిడీ పని కూడా అవ్వదు. మనకు పొగరుబోతుతనం ఉండటం వలన మనం ఏదో గొప్పవారము అని అనుకొంటున్నాము. ఒకవేళ మనకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నా మన తెలివితేటల వలన అనుకూలంగా లేవు, జన్మాంతర సుకృతాన్ని బట్టి భగవంతుడు అలా ఏర్పాటుచేసాడు. మనం ఏమి చేస్తున్నాము అంటే భగవంతుడు ఇచ్చిన అవకాశములను సద్వినియోగం చేసుకోవటం మానివేసి పొగరుబోతుతనం పెంచుకొంటున్నాము. ధనం లేకపోతే లేదని గొడవ, ఉంటే గర్వం. చదువు రాకపోతే చదువు రావటంలేదని గొడవ, చదువు వస్తే అహంకారం పెంచుకోవటం, నేను

పండితుడిని అనుకోవటం. ఆ పాండిత్యం వాడి పొట్టపోషణకు పనికివస్తుందేమో గాని అంతకంటే దేనికి పనికిరాదు. భాగవతంలో ప్రహ్లాదుడు ఏమని చెప్పాడు అంటే మీరు పెద్ద పెద్ద చదువులు చదవండి, వంద డిగ్రీలు పుచ్చుకోండి, ఈ చదువులు అర్థకామాలకు తప్పించి దేనికైనా పనికి వస్తాయా అని అడిగాడు. ఎంత అపూర్వంగా చెప్పాడో చూడండి, మహర్షులు చెప్పిన సారం అనిపించింది. మీరు అమెరికా, రష్యా వెళ్ళి చదువుకొని వచ్చినా ఈ చదువుల వలన ఏమైనా మోక్షం వస్తుందా అంటే రాదు. అయితే ఈ చదువుల వలన ఏమీ ఉపయోగం లేదా అంటే వీటివలన మీరు ధనం సంపాదించవచ్చు, భోగాలు అనుభవించవచ్చు, చివరికి ఇవి అన్నీ వల్లకాటిలోనికి వెళ్ళిపోవాలి. ప్రహ్లాదుడు చెప్పింది అబద్దం అనుకొంటున్నారు, మీకు బుద్ధి ఉంది కదా, మీరు సొంతంగా ఆలోచించుకోండి. పరావిద్య, అపరావిద్య అని విద్యలు రెండురకాలు అని ఉపనిషత్‌లలో చెప్పారు. మనం కాలేజీలలో చదువుకొనే విద్యలు అన్నీ అపరావిద్యలు. వీటివలన మనం ధనం సంపాదించుకోవచ్చు, భోగాలు అనుభవించవచ్చు కాని వీటివలన ఆత్మజ్ఞానం రాదు. మనలను మోక్షానికి తీసుకొని వెళ్ళే విద్య పరావిద్య. నీవు ఎంతో పెద్ద చదువులు చదివినా అందులో అర్థకామాలు తప్పించి ఏముందివయ్యా అంటాడు ప్రహ్లాదుడు. ఆ చదువులు వద్దనలేదు, వాటివలన భోగాలు అనుభవించవచ్చు కాని వాటి వలన శాంతిరాదు, పునర్జన్మలలో నుండి బయటకు రాలేవు. మీకు డబ్బు ఉంటే భోగాలు అనుభవించవచ్చు, తరువాత రోగాలు వస్తాయని మటుకు గుర్తుపెట్టుకోండి. ముందు డబ్బు, తరువాత భోగాలు, ఆ తరువాత రోగాలు. పూర్వజన్మలో మనం అనుభవించిన భోగాలే ఈ జన్మలో రోగాలకింద వస్తాయి. భోగప్రవృత్తి లేనివాడికి రోగం రాదు. మనకు డబ్బు ఉందని భోగాలు అనుభవించటం ప్రారంభిస్తే ఇవన్నీ రోగాలు కింద వస్తాయని తెలియక మనం భోగాలలో పడిపోతున్నాము. భోగం అనుభవించాడంటే వాడికి తప్పక రోగం వచ్చి తీరుతుంది. అక్కడిదాక ఎందుకు ఏదైనా మనం తినేది బాగుందని కొంచం ఎక్కువ తింటే మరుసటిరోజు కడుపునొప్పి లేకపోతే విరోచనాలు పట్టుకొంటాయి దీనికి శాస్త్రం ఎందుకు మనం కళ్ళతోటి చూస్తున్నాము కదా.

భగవంతుడు అందరి హృదయాలలో ఉన్నాడు అందులో సందేహం లేదు. ఆయన సూక్ష్మాతిసూక్ష్మంగా ఉన్నాడు అందుచేత మీ ఇంద్రియాలకు కనబడడు. మీ ఇంద్రియాలకు కనబడటంలేదు కాబట్టి ఇది అబద్దం అని మీరు అనుకొంటున్నారు. మీకు బుద్ధి సూక్ష్మత లేకపోవటం వలన పరమేశ్వరుడు చెప్పిన మాటలు అసత్యాలు అని మీరు అనుకొంటున్నారు. స్థూలబుద్ధి ఉన్న వాడికి ఆయన తెలియబడడు, ఎవడి బుద్ధి అయితే సమానంగా ఉందో,







అత్తగారిని తిడితే అత్తగారికి దేవుడు జ్ఞాపకం వస్తాడు, ఇలా ఏదో కారణం వలన దేవుడు జ్ఞాపకం వస్తున్నాడు. సంసారం బాగుంటే గర్వం, సంసారం బాగా లేకపోతే ఏడుపు. డబ్బు ఉంటే గర్వం, డబ్బు లేకపోతే ఈ సంసారం ఎలా వెళుతుంది అని గొడవ అంతేగాని అసలు మోక్షమార్గంలో మనలో ఎంతమంది ఉన్నారు. మన కులం ఏదైనా, మన మతం ఏదైనా, మనం స్త్రీలైనా, పురుషులైనా, మనం ధనవంతులైనా, పేదవారైనా, పండితులైనా, పామరులైనా మోక్షాన్ని పొందటమే మన గమ్యం.

ప్రకృతి గుణాలలో నుండి, అవిద్యలో నుండి మనం విడుదల పొందాలి. ఈ సృష్టిలోనికి వచ్చిన ప్రయోజనం అదే. ఇంతకు మీకు చెప్పేది ఏమిటి అంటే మీ పనులు మీరు చేసుకోవచ్చు. సోమరితనంగా ఉండనక్కరలేదు, మోక్షం పొందాలి అనే మార్గంలో మనం లేము కాని ఉన్నాము అనుకొంటున్నాము, ఇదొక మాయ. ఆ మార్గంలో లేము అన్న సంగతి తెలిస్తే అయ్యో మనం ఆ మార్గంలో ప్రవేశించాలి అని మనకు అర్థమౌతుంది, ఆ మార్గంలోనే ఉన్నాము అనుకొంటే ఇంకెలా తెలుస్తుంది. మనం ఎంజాయ్‌మెంట్ మార్గంలో ఉన్నాము కాని పెర్‌ఫెక్షన్ మార్గంలో లేము. మనం నరకానికి వెళ్ళే మార్గంలో ఉండి స్వర్గానికి వెళ్లిపోతాము అనుకొంటున్నాము, అక్కడికి వెళ్ళాక ఇది స్వర్గం కాదు, ఇది నరకం అని మనకు తెలుస్తుంది. అందుచేత మనం బహుజాగ్రత్తగా ఉండాలి. మనం చేసే పనులకు, మాట్లాడే మాటలకు, మనకు వచ్చే ఆలోచనలకు కూడా మనం భగవంతుడికి సమాధానం చెప్పాలి. భగవంతుడు కర్మసాక్షి. మనం మోక్షమార్గంలో ఉంటే మనమాట, మనచేత, మన ఆలోచనలు అన్నీ కండిషన్‌లో పడిపోతాయి, అహంభావన తగ్గిపోతుంది. ఈలోకం లేనప్పుడు, పంచభూతాలు లేనప్పుడు, జీవకోటి లేనప్పుడు కూడా భగవంతుడు ఉన్నాడు. అసలు భగవంతుడు అంటూ ఒకడు లేకపోతే ఈ సృష్టేరాదు. వాడే మనకు యజమాని, వాడే మన కంట్రోలర్, వాడే మన భర్త. మనం చేసే కర్మలకు ఫలితాన్ని ఇచ్చేవాడు కూడా ఆయనే. నీకు భగవంతుడి మీద నమ్మకం ఉంటే భక్తి మార్గం మంచిది, శరణాగతిమార్గం మంచిది. భగవంతుడు ఉన్నాడా, లేడా అని నువ్వు ఏరోజుకారోజు అనుమానం పెట్టుకొంటే విచారణా మార్గం మంచిది, నేను గురించి విచారణ చేసుకో. నీవు ఏ మార్గంలో ప్రయాణం చేసినా దేహగతమైన నేనును తొలగించుకోవాలి. మాకు తలంపులు పీడించేస్తున్నాయి, సంకల్పాలు పీడించేస్తున్నాయి అని కొంతమంది అంటారు. దీనికి భగవాన్ ఏమి చెపుతున్నారు అంటే నీకు ఈశ్వరుడి పట్ల పూర్తి నమ్మకం ఉంటే, ఈశ్వరసంకల్పం ఎలా ఉంటే అలా జరుగుతుంది అని నీకు పూర్తి విశ్వాసం

చేస్తున్నారు మనం మంచికర్మలు చేసినా, చెడుకర్మలు చేసినా దేహాభిమానంలో నుండి వచ్చే సంకల్పాలవలననే చేస్తున్నాము ఇప్పుడు లోకంలో జరిగే పనులు అన్నీ కూడా అంతే. ఒకసారి వాసనపడితే దానిని తొలగించుకోవటం చాలా కష్టం అంతకంటే ఎండ్రిన్ తాగితే శరీరంలోనుండి ఆ ఎండ్రిన్‌ను తొందరగా బయటకు పంపవచ్చుకాని ఒకసారి మనస్సులో వాసనపడితే దానిని బయటకు పంపటం చాలాకష్టం. దానికి ఎంతో సాధన చెయ్యాలి, సజ్జనసాంగత్యం ఉండాలి, గురువు అనుగ్రహం ఉండాలి. అసలు పరమేశ్వరుని దయలేకుండా ఆయనను మనం స్మరించలేము. ఇందులో మన తెలివితేటలు ఏమీ లేవు. మనకు భగవంతుని స్మరించుకోవాలనే బుద్ధి కలుగుతూ ఉంటే ఆ బుద్ధిని కలుగజేసేవాడు కూడా ఆయనే. ఇంక మనం ఎక్కడ ఉన్నాము. మనం లేనేలేము. కాని మనం ఉన్నాము అని అజ్ఞానం వలన మనకు అనిపిస్తుంది. మనకు పరిస్థితులు బాగా ఉంటే, భగవంతుడు మనలను ఆ పరిస్థితులలో పెట్టాడు అనే విషయం తెలియకపోవటం వలన, మా తెలివితేటల వలన ఇలా ఉన్నాము అనుకొంటాము. అంటే మనకు శరణాగతిలేదు.

నీ మనస్సును, బుద్ధిని నాకు అర్పిస్తే మనస్సులో ఉన్న, బుద్ధిలో ఉన్న వాసనలు, బలహీనతలు అన్నీ పోతాయి, అవి పోవటమే కాదు నా స్వరూపాన్ని పొందుతావు అని పరమాత్మ చెపుతున్నాడు. ఒకవేళ నేను చెప్పిన ఈ పని నీకు చేతకావటంలేదు అనుకో ఫలకాంక్ష లేకుండా పనిచెయ్యి. ఫలకాంక్ష లేకపోతే ఫలితం రాదేమో అని అందరికి భయం. మన కోరికకు, ఫలితం రావటానికి ఏమీ సంబంధం లేదు. ప్రారబ్ధంలో ఏదైతే ఉందో అది నీ కోరికతో సంబంధం లేకుండా వస్తుంది. శక్తి ఈశ్వరుడిది, జీవుడికి శక్తి లేదు. పరమేశ్వరుడు మనకు డబ్బు ఇచ్చినా, చదువు ఇచ్చినా, యశస్సు ఇచ్చినా ఏది ఇచ్చినా సరే పరమేశ్వరుడు ఇచ్చింది కొంత ఆయనకు ఇస్తూ ఉంటే ఆయనకు మనమీద ప్రీతి కలుగుతుంది. మీకు నేను ఏదైనా పండు ఇస్తున్నాను అనుకోండి మీ రూపం నాకు అనవసరం, మీ పేరు నాకు అనవసరం, మీ కులం నాకు అనవసరం, అంతర్యామిగా ఉన్న ఈశ్వరుడి ప్రీతికోసం ఇవ్వాలి. ఎందుచేతనంటే అంతర్యామిగా ఉన్న ఈశ్వరుడికి మన మీద ప్రీతి కలుగకపోతే ఆయన స్వరూపాన్ని మనకు ఇవ్వడు, మనకు మోక్షం రాదు. ఇక్కడ ఇంతమంది కూర్చున్నాము. మోక్షం పొందటంమాట అటు ఉంచండి అసలు మనలో ఎవరైనా మోక్షమార్గంలో ఉన్నామా అంటేలేము. కొంతమంది ఇంటి దగ్గర ఏవో కష్టాలు వస్తే దేవుడిని స్మరించుకోవటం, ఆరోగ్యం బాగా లేకపోతే దేవుడిని జ్ఞాపకం పెట్టుకోవటం, అత్తగారు కోడలిని తిడితే కోడలికి దేవుడు గుర్తుకు వస్తాడు, కోడలు







ఎవడి మనస్సు అయితే నిర్మలం అయిందో, కామ్యకర్మలు కాకుండా నిష్కామకర్మలు ఎవడైతే చేస్తున్నాడో వాడికి మాత్రమే హృదయంలో ఉన్న నారాయణుడు ఎరుకలోనికి వస్తాడు అని ఉపనిషత్‌లలో చెప్పాడు. అమ్మవారిని దుర్గరూపంలో, లక్ష్మి రూపంలో, సరస్వతీరూపంలో ఆరాధిస్తారు. మీరు ఏ రూపంలో ఆరాధించినా రూపాలు తేడా కాని ఉన్న శక్తి ఒక్కటే, అది గుర్తు పెట్టుకోండి. మనం మంచిని వదిలేస్తే మన మనస్సులోనికి చెడ్డ ప్రవేశిస్తుంది. అందుచేత ఎప్పడూ మనం మంచిని విడిచి పెట్టకూడదు, మంచిని స్వీకరించాలి. మంచి మాట్లాడాలి, మంచి పనులు చేయాలి. కొంతమంది మంచి మాటలు మాట్లాడతారు కాని మంచి పనులు చేయరు అంటే వారి నోటికి, చేతికి చాలా దూరం ఉంటుంది. సాధ్యమైనంతవరకు మంచిని అలవర్చుకోవాలి. పునాదిలో మంచితనం లేకుండా ఆత్మజ్ఞానం కలుగదు. మంచివాడు ఇతరులలో ఉన్న గుణదోషాలను వెతకడు, అందరినీ సమానంగానే చూస్తాడు. మంచిస్నేహాలు చేసి అనేక మంది అభివృద్ధిలోనికి వచ్చినవారు ఉన్నారు, చెడుస్నేహాలు చేసి అనేకమంది పాడైపోయినవారు ఉన్నారు. అమ్మవారు చెప్పేది ఏమిటి అంటే లోకంలో ఏ వస్తువు మీద కూడా ప్రీతి లేకుండా కేవలం భగవంతుడి మీద మాత్రమే ప్రీతి ఉన్నవాడికి భగవంతుడి దయ కలుగుతుంది, భగవంతుడి సాక్షాత్కారం పొందుతాము. మనకు లోకం గొడవలు అన్నీ కావాలి, భగవంతుడు కూడా కావాలి. మనకు చాలావాటిమీద ప్రీతి ఉంది. మన శరీరం చనిపోయేటప్పడు మనకు భగవంతుడు గుర్తుకురాడు, మన హృదయంలో దేనిమీదైతే ఎక్కువ ప్రీతి ఉందో అదే మనకు గుర్తుకు వస్తుంది.

మనకు కోరికలు వస్తాయి, కోపం వస్తుంది, విసుగు వస్తుంది. వాటి వేగం తగ్గాలంటే నిరంతరం భగవంతుడిని స్మరించుకోవటం వలన వాటి వేగం తగ్గుతుంది. శక్తి లేకుండా ఏ పని అవ్వదు, అమ్మవారు అంటే శక్తి. శక్తి అనుగ్రహం అందరికీ అవసరమే. సంవత్సరం పొడుగునా అమ్మవారిని ఆరాధించలేకపోయినా కనీసం ఈ నవరాత్రులలో అమ్మవారిని ఆరాధించినా సంవత్సరం పొడుగునా ఆరాధించిన ఫలితం వస్తుంది. లోపల అంతర్యామిగా ఉన్న ఈశ్వరుడు మనకు అనుభవంలోనికి వచ్చేవరకు మిధ్యాజ్ఞానం ఏ మనిషినీ విడిచిపెట్టదు. మనం చేసే సాధనలు అన్నీ కూడా అంతఃకరణం బాగుచేసుకోవటానికే. అంతఃకరణం శుద్ధి అయితే అది అణిగిపోతుంది, అణిగిపోయిన అంతఃకరణానికే లోపలఉన్న పరమాత్మ వ్యక్తమవుతాడు. మన మనస్సును బాగుచేసుకోవటం కంటే మించిన పని ఏమీలేదు. గీతలో పరమాత్మ ఏమని చెప్పాడు అంటే నీకు బయట ఎంతమంది విరోధులు ఉన్నా ఇబ్బందిలేదు,

నీ మనస్సును నీవు స్నేహితుడిగా చేసుకో. నీ మనస్సు నీకు విరోధంగా ఉంటే బయట ఎంత మంది స్నేహితులు ఉన్నా నీకు ప్రయోజనం లేదు. నీ మనస్సుతో విరోధం పెట్టుకోవద్దు, దానిని అదుపులో పెట్టుకో, దానిని మచ్చిక చేసుకో, అదే నీవు చేయవలసిన ముఖ్యమైన పని. ఎప్పుడైతే మనస్సు నిర్మలం అయిందో, మనోనిగ్రహం వచ్చిందో అప్పుడు ఆత్మజ్ఞానం కలుగుతుంది. ఈశ్వరధ్యానం, ఈశ్వరస్మరణ విడిచిపెట్టేస్తే మనస్సు ఇంద్రియాల ద్వారా బయటకు వచ్చేస్తుంది, ప్రకృతిలో కలిసిపోతుంది. ఈశ్వరపాదాలను విడిచిపెట్టకుండా ఉంటే మనస్సు అణిగిపోతుంది. అణిగినమనస్సుకు ఆత్మజ్ఞానం కలుగుతుంది. మన దేహయాత్రకు సరిపడ పనులు చేసుకొంటూ మిగతాది ఈశ్వరప్రీత్యర్థం పనులు చేయమన్నారు, ఈశ్వరుని దయను మనం సంపాదించాలి. జ్ఞానేశ్వర్ ఏమన్నారు అంటే మీరు కోరికతో పనులు చేస్తారు, దానికి ఫలితం వస్తుంది, ఆ ఫలితం అనుభవించటానికి మీకు శరీరం వచ్చితీరుతుంది, దానిని ఎవరూ ఆపలేరు అని చెప్పారు. విత్తనాన్ని వేగించి భూమిలో పెడితే వేయించిన విత్తనం ఎలాగైతే మొలవదో అలాగ కర్మఫలకాంక్ష లేకుండా కర్మచేసినవాడికి పునర్జన్మరాదు అని జ్ఞానేశ్వర్ చెప్పారు. కోరికతో పనులు చేస్తూ ఉంటే అవి మామూలు విత్తనాల వంటివి, వాటిని భూమిలో నాటితే ఒక వర్షం వస్తే మొక్కలు వచ్చేస్తాయి అలాగే మీరు చేసిన కర్మలన్నింటికి ఫలితాలు వచ్చేస్తాయి, వాటిని అనుభవించవలసిందే. నిష్కామకర్మ మటుకు వేయించిన విత్తనంలాంటిది, అది భూమిలో పెట్టినా మొలవదు అని జ్ఞానేశ్వర్ చెప్పారు.

మీరు నామాన్ని శ్రద్ధగా చేసుకోండి. మన మనస్సు దుర్మార్గంలో ఉంటే, ఆ దుర్మార్గాన్ని దూరంగా తరిమివేసి మనలను మంచిమార్గంలో పెట్టే శక్తి నామానికి ఉంది. మీ పేరు సుభద్ర అనుకోండి, సుభద్ర అని పిలిస్తే మీరు ఎలా పలుకుతున్నారో అలాగే మనం భగవంతుడి నామం చేసేటప్పుడు అక్కడ ప్రతిస్పందన ఉంటుంది. నామయజ్ఞానికి మీకు డబ్బుతో పని లేదు. యజ్ఞాలలో జపయజ్ఞం నేను అని భగవంతుడు చెప్పాడు. భగవంతుడి నామాలలో ఏ నామం మీకు ఇష్టం అయితే ఆ నామాన్ని ప్రీతిగా చేస్తూ ఉంటే మీ మనస్సు చల్లబడుతుంది, మీకు దుర్మార్గబుద్ధి పోయి సన్మార్గబుద్ధి కలుగుతుంది. మీకు భగవంతుడితో అనుసంధానం కలుగుతుంది. ఇదంతా నామం యొక్క మహిమ. పాండవులకు ఎక్కువ రాజ్యం గొడవ అదీ లేదు, ఎక్కువ కృష్ణ స్మరణే. ఓ కృష్ణా! నీవు కన్నతల్లికి పెద్ద ఉపయోగపడలేదు, పెంచినతల్లికి పెద్ద ఉపయోగపడలేదు, నిన్ను స్మరించే పాండవులకే కదా జీవితం పొడుగునా ఉపయోగపడ్డావు, ఇదంతా నీ స్మరణ యొక్క మహత్యమే కదా అంటాడు జ్ఞానేశ్వర్.







పరమాత్మ చెపుతున్నాడు.

భగవంతుడు ఎట్టివాడు, భగవంతుడిలో ఉన్న విశేషం ఏమిటి అనేది భక్తుడికి తెలుస్తుందికాని భక్తుడు కానివాడికి రంపం పెట్టికోసినా వాడికి భగవంతుడి గురించి తెలియదు. భక్తుడికి భగవంతుడి యొక్క వైభవం తెలుస్తుంది కాని భక్తుడు కాని వాడికి తెలియదు. మనకు అతిశయం ఉండటం వలన భగవంతుడు చెప్పిన మాటలు మనకు అర్థం కావటంలేదు, అందువలన పాడైపోతున్నాము. సన్యాసం అంటే తెల్లబట్టలు తీసేసి ఎర్రబట్టలు కట్టుకోవటం కాదు, మీలోపల ఉన్న మమకారాన్ని తగ్గించుకోవటమే సన్యాసం అని భగవాన్ చెప్పారు. మమకారం తగ్గించుకొంటే మీరు ఇంట్లో ఉన్నా సన్యాసులే. జ్ఞానికి అజ్ఞానికి తేడా ఏమిటి అంటే అజ్ఞాని తన కుటుంబ సభ్యులను ఎలా ప్రేమించుకొంటాడో జ్ఞాని సృష్టిని అలా ప్రేమిస్తాడు. ఆ దేహమే తాను అని అజ్ఞాని అనుకొంటాడు కాబట్టి ఆ దేహ సంబంధం ఎంత వరకో అంతవరకే ఉంటాడు. ఈ దేహం ఏదో రోజు చనిపోతుంది. దేహం చనిపోయాక మన కుటుంబ సభ్యులకు మనకు ఏమీ సంబంధం ఉండదు. మనం ట్రైనులో ప్రయాణం చేసేటప్పుడు ప్రక్కన ఉన్నవారితో స్నేహంగా మాట్లాడతాము, వారితో కలిసి తింటూ ఉంటాము, ట్రైన్‌లో ఉన్నంతసేపు అలా ఉండి ఎవరి స్టేషన్‌వచ్చినప్పుడు వారు దిగి వెళ్ళిపోతాము. అలాగే దేహం చనిపోయిన తరువాత మనకు మన కుటుంబ సభ్యులకు ఏమీ సంబంధం ఉండదు, అది తెలియక విపరీతమైన మమకారం పెట్టుకొంటాము. ఈ దేహాన్ని బట్టే కుటుంబ సభ్యులకు మనకు సంబంధంకాని లేకపోతే మనకు వారికి సంబంధం లేదు. ఈ దేహం చనిపోయాక వారెవరో, మనం ఎవరో? దేహం చనిపోయాక వాడి సంస్కారాలను బట్టి, వాసనలను బట్టి ఆ జీవుడు ప్రయాణం చేస్తాడు. వీడు ఏ లోకంలోనికి వెళ్ళాలి, అక్కడ ఎంతకాలం ఉండాలి, మరల ఈ జీవుడు ఎక్కడ పుట్టాలి ఇదంతా ఈశ్వరాజ్ఞనుబట్టి జరుగుతుంది, ఇదంతా గొప్ప ఎడ్మినిస్ట్రేషన్.

మనలో ఉన్న వ్యక్తిభావన నశిస్తే ఇప్పుడు ఈ పుస్తకం నాచేతిలో ఎలా ఉందో అలాగ మనం భగవంతుడి చేతిలో పనిముట్టు అవుతాము. భగవంతుడి చేతిలో పనిముట్టు అయ్యేవరకు నేనేదో సాధిస్తున్నాను, నేనేదో సాధిస్తున్నాను అనుకొంటాడు. భగవంతుడి చేతిలో పనిముట్టు అయ్యాక నావల్ల ఏమీ కాదు, ఇదంతా చేసేది భగవంతుడే అనే అనుభవం వాడికి కలుగుతుంది. అప్పుడు ఇంక వాడికి గర్వం పుట్టటానికి అవకాశం లేదు. దేహబుద్ధి లేకుండా మనలో కర్మలు చేసేవారు ఎంతమంది ఉన్నారు. ఒకవేళ మంచి కర్మలు చేసినా దేహబుద్ధితోనే

దేహయాత్రకు సరిపడ పనులు చేసుకొంటూ, మిగతా కాలాన్ని నాలో ఐక్యం అవ్వటానికి ఉపయోగించుకోండి, నాలో ఐక్యం అవ్వటానికి సాధన చెయ్యండి. నేను ఎక్కడో ఉన్నానని మీరు అనుకొంటున్నారు. మీ మనస్సు వెనుకన, మీ తలంపుల చాటున, నేను అనే బుద్ధి వెనకాల నేను ఉన్నాను అన్న సంగతి మీకు తెలియక ఎక్కడో ఉన్నానని మీకు అనిపిస్తుంది అని పరమాత్మ చెపుతున్నాడు. మనస్సు అణగకపోతే ఎన్నిసార్లు శరీరాలు పుట్టినా, ఎన్నిసార్లు చనిపోయినా ప్రయోజనం లేదు. అణిగిన మనస్సుకుకాని అమృతానుభవం కలుగదు.

కోరికతోటి పనిచేస్తూ ఉంటే రజోగుణం, తమోగుణం పెరుగుతాయి. ఈ రజోగుణం, తమోగుణం లోపల పనికిరాని వాసనలను పెంచేస్తాయి. ఫలకాంక్ష లేకపోతే ఫలితం రాదేమో అని చాలామంది అనుకొంటారు. వచ్చే ఫలితం వస్తుంది. భౌతికంగా వచ్చే ఫలితం కంటే లోపల మనస్సు బాగుపడుతుంది. ఫలకాంక్ష లేకుండా కర్మచేసేవాడు పవిత్రుడవుతాడు. మనందరికి అతిశయం ఉంది. అతిశయం అంటే పైకి పెద్దమనుషులులాగే ఉంటాము కాని లోపల మేము గొప్పవారము, మేము మంచివారము, మేము భక్తిగా ఉంటున్నాము, ఏదో సాధనలు చేసుకొంటున్నాము అనుకొంటాము. సంవత్సరానికి ఒక రూపాయి చందా యిచ్చినా మేము దానధర్మాలు చేస్తున్నాము అనుకొనేవారు ఉన్నారు. పైకి అందరిలాగే ఉంటారుకాని లోపల నాలో ఏదో ప్రత్యేకత ఉంది, నాకు జ్ఞానం వచ్చేసింది అనుకొంటాము. ఇలాగ అతిశయం పెంచుకొంటాము. మనకు భక్తి ఉంటుంది కాని అవగాహన లేక, అర్థం చేసుకోవటంలో పొరపాటు వలన మాలో ప్రత్యేకత ఉంది అనుకొంటాము, అక్కడనుండి పతనం ప్రారంభమవుతుంది. అందువలన అతిశయం పనికిరాదు. ధర్మాలగురించి, దానాలగురించి జ్ఞానేశ్వర్ ఒకమాట చెప్పాడు. నేను అక్కడ ధర్మం చేసాను, ఇక్కడ ధర్మం చేసాను అని ఇలా చెప్పకొంటూ ఉంటే నీ ధర్మం అంతా అధర్మంగా మారిపోతుంది అని జ్ఞానేశ్వర్ చెప్పాడు. అంటే మంచి ఫలితం ఉండదు, చివరకు చెమట మిగులుతుంది. నేను అక్కడ మంచి చేసాను, ఇక్కడ మంచి చేసాను అంటే నీవు చేసిన మంచి అంతా చెడ్డకింద మారిపోతుంది, దేహాభిమానం పెరిగిపోతుంది అన్నాడు జ్ఞానేశ్వర్. ఈ దేహం ఉండగా ఎవడైతే బ్రహ్మస్వరూపం పొందాడో, ఎవడికైతే దేహబుద్ధి పోయి ఆత్మబుద్ధి కలిగిందో వాడికి ఇంక దుఃఖంతోటి, కోరికతోటి పనిలేదు. తనను తాను ఎలా చూసుకొంటాడో బ్రహ్మస్వరూపం పొందినవాడు జీవకోటినంతా అలాగే చూసుకొంటాడు. మీరంటే మీకు ఎంత ఇష్టమో జీవకోటిని కూడా అంత ఇష్టంగా చూసుకొంటాడు. వాడికి ఉత్కృష్టమైన భక్తి కలుగుతుంది, వాడు నా భక్తుడు అవుతాడు అని







తులసీదాసు ఏమి చెప్పాడు అంటే కొంతమందికి విద్య నేర్చుకోవాలి అనే కాంక్ష ఉంటుంది, రెండో పక్క సిగ్గు ఉంటుంది, ఏదైనా అడగాలంటే సిగ్గు, ఎవరైనా ఏమైనా అనుకొంటారేమో అని సిగ్గు. నీకు విద్యని ఆర్జించాలనే కోరిక ఉన్నా సిగ్గు ఉంటే ఏమీ ప్రయోజనం లేదు, ఆ కాంక్ష శుభ్రంగా అలా అణిగిపోతుంది, ఇంక అభివృద్ధిలోనికి రాలేవు అని చెప్పాడు. ఇప్పుడు శృంగవృక్షం మీటింగుకు వెళుతున్నాము ఎవరైనా ఏమైనా అనుకొంటారేమో అని ఆలోచిస్తే ఇంక విద్య ఏమి వస్తుంది. ఒకవేళ ఎవరైనా అనుకొంటే ఆ అనుకొనేవారు మరణానంతరం నీ కూడా వస్తారా? నిన్ను రక్షిస్తారా? ఇటువంటి పిచ్చి గొడవలు వద్దు.

మనం ఏదైనా పనిచేయాలంటే మూడు శక్తులు మనకి ఉండాలి. మంచిసంకల్పం రావాలి, మంచిసంకల్పం రావటమే లక్ష్మీదేవి. మంచిసంకల్పం వస్తే సరిపోదు, ఆ పని ఎలా చెయ్యాలి అని తెలుసుకోవటమే సరస్వతీదేవి. తెలుసుకొంటే సరిపోదు, తగిన శక్తి ఉంటేగాని ఆపని చేయలేము, ఆ శక్తిని ఇచ్చేదే దుర్గమ్మ. అందుచేత ఈ మూడు ప్రతీమనిషికి అవసరమే. అమ్మవారు అంటే మనకేమీ సంబంధం లేనిది అని అనుకోవద్దు. ఈ మూడు శక్తులే అమ్మవారు. మనకు భక్తికి మించిన సొమ్ములేదు. కొంతమందికి శుద్ధభక్తి ఉంటుంది. ఆ భక్తిలో ఇంక కర్మను కలవనివ్వరు. పరమేశ్వరుడి పాదాలపట్ల ధ్యానం తప్పించి ఇంకేమీ వారికి ఉండదు. వీరు చెడ్డవారు, వారు మంచివారు అనే తలంపులు కూడా వారికి ఉండవు, వారు, ఈశ్వరుడు ఉంటారు అంతే. నిరంతరం ఈశ్వరుడి పాదాలను పట్టుకొని ఉంటారు, ఇంక వారికి పునర్జన్మ ఏమిటి? మనం లోకం పాదాలను పట్టుకొని ఉంటాము, ఆ లోకం మనలను ముంచేస్తుంది. మనం స్థంబం పట్టుకొని తిరుగుతూ ఉంటే పడిపోము. ఎందుచేత మనకు స్థంబం ఆధారంగా ఉంది. అలాగే ఈశ్వరుని పాదాలను పట్టుకొని మనం ఏ పని చేస్తున్నా ఆ పని మనలను బంధించదు, పతనం అవుతాము అనే భయం మనకు ఉండదు.

మనం గుడికి వెళ్ళినప్పడు, ఇంటిలో పూజగదిలో ఉన్నప్పడు భగవంతుడి నామాన్ని స్మరిస్తాము. కొంతమంది వారు ఏ పని చేస్తున్నా భగవంతుడిని స్మరిస్తూ చేస్తారు. ఏపని చేయకపోతే భుక్తి వెళ్ళదు కదా వారు చేస్తున్న పనిలో కూడా భగవంతుడిని స్మరిస్తూ చేస్తారు. వారు ఈశ్వరానుగ్రహానికి పాత్రులవుతారు. ఉన్నది ఉన్నట్లుగా మీకు వ్యక్తమైతే మీరు పునర్జన్మలలో నుండి, అశాంతిలో నుండి, దుఃఖంలో నుండి బయటకు వచ్చేస్తారు. ఈ దేహాలు పుట్టటం, చనిపోవటం, ఈ పుణ్యపాపాలకీ అసలు వస్తువుకీ ఏమీ సంబంధం లేదు. సూర్యుడు ఉన్నాడు. ఆయన ప్రతిబింబం నీటిలో కనిపిస్తుంది. ఉన్నాడు కాబట్టి ప్రతిబింబం కనిపిస్తోంది. సూర్యుడికి,

ప్రతిబింబానికి ఏమీ సంబంధం లేదు. అదేవిధంగా ఈ చావుపుట్టుకలకు, పుణ్యపాపాలకు లోపల ఉన్న పురుషుడికి ఏమీ సంబంధం లేదు. మనకు భగవంతుడి పాదాలయందు భక్తి కుదిరితే చెడుఆలోచనలు, చెడు తలంపులు రావు. మీరు జాగ్రదవస్థలో నామం బాగా చేస్తున్నారు అనుకోండి, గాఢనిద్రలో మీ మనస్సు నామం చేసేస్తుంది, దీనివలన మీకు ఆధ్యాత్మికంగా శక్తి కలుగుతుంది. మీకు రకరకాల తలంపులు వస్తూ ఉంటాయి, ప్రకృతి గొడవలు వస్తూ ఉంటాయి, మనస్సులో హెచ్చుతగ్గులు వస్తూ ఉంటాయి, కోరికలు వస్తూ ఉంటాయి. మీరు జపం శ్రద్ధగా చేస్తూ ఉంటే జపం వీటి అన్నింటిని ఆపుచేస్తుంది. ప్రకృతి గొడవల నుండి నామం మిమ్మల్ని విడదీసి ఈశ్వరపాదాల దగ్గరకు మిమ్మల్ని చేరుస్తుంది, నామానికి అంతశక్తి ఉంది. అందుచేత మీరు నామాన్ని విడిచిపెట్టవద్దు. జపం చేయగా చేయగా, ధ్యానంచేయగా చేయగా మీకు ఆత్మజ్ఞానం కలుగుతుంది. జ్ఞానేశ్వర్ ఏమి చెప్పాడు అంటే ఒక గదిలో చీకటిగా ఉంది అనుకోండి నిన్ను అలా చేస్తాను, ఇలా చేస్తాను, నిన్ను చంపేస్తాను చీకటి వెళ్ళిపో అంటే అది వెళుతుందా వెళ్ళదు. దీపం వెలిగిస్తే చీకటి వెళ్ళిపోతుంది. అలాగే నీలోపలఉన్న రుగ్మత, నీలోపల ఉన్న చీకటి పోవాలి అంటే ఏదో బయట గుడి కట్టించాను, ఆ పని చేసాను అంటే అది పోతుందా? పోదు. భక్తి జ్ఞాన, వైరాగ్యములు సంపాదించుకొంటే నీలోపల ఉన్న చీకటి బయటకు పోతుంది అని చెప్పాడు. వైరాగ్యం ఉన్న వాడికి ఈ సృష్టి అంతా గడ్డిపరక కింద ఉంటుంది. వైరాగ్యం లేనివాడికి ఎక్కడైనా రోడ్డు మీద ఒక గడ్డిపరక కనిపిస్తే అది బంగారం కింద వాడికి అనిపిస్తుంది, జపం అక్కరలేనితలంపులను ఆపుచేస్తుంది, నీ మనస్సును కండిషన్‌లో పెట్టి ఈశ్వరుడిలో ఐక్యం చేయటానికి జపం సహకరిస్తుంది. మీకు తెలిసిన మంచిని ఇతరులకు అర్థమయ్యేలాగ చెపితే అది జ్ఞానయజ్ఞం. భగవంతుడు చెప్పిన మాటలను అధ్యయనం చేయటం స్వాధ్యాయ యజ్ఞం. నీవు సంపాదించుకొన్న దానిలో ఇతరులకు కొంత సహాయం చేస్తే అది ద్రవ్యయజ్ఞం. జపం కూడా యజ్ఞమే.

మీరు పాడైపోయే మాటలు చెవులతో వినకండి, పాడైపోయే దృశ్యాలు కళ్ళతో చూడకండి. కళ్ళతో చూసి పాడైపోతూ ఉంటే, చెవులతోవిని పాడైపోతూ ఉంటే ఆ కళ్ళు ఎందుకు? ఆ చెవులు ఎందుకు? ఆ కళ్ళు చెవులు మిమ్మల్ని పాడుచేస్తూ ఉంటే ఆ కళ్ళు ఏమి చేసుకొంటారు, చెవులు ఏమి చేసుకొంటారు. మీ కళ్ళను, చెవులను అదుపులో పెట్టుకోండి. నరం లేని నాలుకను అదుపులో పెట్టుకోండి. భగవంతుని రూపం మీదో, నామం మీదో మీ మనస్సును నిలబెడితే అవసరంలేని ఆలోచనలు, అవసరంలేని తలంపులు రావు. మీరు నిరంతరం జపం చేస్తూ ఉంటే







చెప్పేది హితవుగా చెప్పాలి. ఎక్కడ అహంకారం లేదో, ఎక్కడ మమకారం లేదో, ఎక్కడ అతిశయం లేదో, ఎక్కడ అసూయ లేదో అక్కడ సత్యం ఉంది. అక్కడికి చేరుకోవాలి అంటే ఇవన్నీ పోగొట్టుకొంటేనే గాని అక్కడికి వెళ్ళలేము. కులాలు, నక్షత్రాలు, చావులు, పుట్టుకలు ఇవన్నీ దేహం మీద ఆధారపడి ఉన్నాయి కాని ఇవి సత్యం కాదు. ఇవన్నీ వ్యవహారిక సత్యములు మాత్రమే. అసత్యములో అహంకారం ఉంది, మమకారం ఉంది, దేహాభిమానం ఉంది. సత్యంలో మనం అనుకొనేవి ఏమీ లేవు. సత్యంలో ఇవి ఏమీ లేవు అని అనుకొంటే సరిపోదు, ఇవన్నీ పోగొట్టుకొంటేనేగాని సత్యం మనకు తెలియదు.

ఈ సృష్టి అంతా నారాయణ స్వరూపమే. ఈ లోకం అంతా పరమాత్మలో నుండే వచ్చింది, పరమాత్మలోనే ఐక్యమవుతుంది. ఈ జీవుడు, లోకం పరమాత్మ యొక్క నీడలు. మనం పరమాత్మను అందుకోవాలి అంటే అతిశయం లేకుండా చూసుకోవాలి. మన చేతిలో ఏమీలేదు కాని ఏదో ఉన్నట్లు మనకు అనిపిస్తుంది. మనకు అతిశయం ఉంది కాబట్టి, అహంకారం ఉంది కాబట్టి మనమే ఏదో ఉద్ధరిస్తున్నాము అని మనకు అనిపిస్తుంది, ఇది మనలో ఉన్న అజ్ఞానానికి గుర్తు. ఈ అజ్ఞానాన్ని పోగొట్టుకోవటమే మన జీవిత లక్ష్యం. ఎంతో సాధన చేస్తేగాని, ఈశ్వరానుగ్రహం ఉంటేగాని మనం అజ్ఞానంలోనుండి విడుదల పొందలేము. వ్యవహారంలో ద్వైతం ఉంది, ప్రకృతిలో ద్వైతం ఉంది, అసత్యంలో ద్వైతం ఉంది కాని సత్యంలో ద్వైతం లేదు. ద్వైతబుద్ధి నశించాలి. చిన్న విత్తనంలో పెద్ద మర్రిచెట్టు ఎలా దాగి ఉందో అలాగే దేహము నేను అనే చిన్న తలంపులోనే మొత్తం వాసనలు, సంస్కారాలు, పూర్వజన్మలు, పునర్జన్మలు, పుణ్యకర్మలు, పాపకర్మలు మొత్తం సృష్టి అంతా అందులోనే ఉంది, ఆ చిన్న తలంపును మనం పోగొట్టుకోగలిగితే మనం అన్నీ సాధించినట్లే. అది పోగొట్టుకోకుండా ఏమి సాధించినా అంతా ఒకటిలేని సున్నలు. దీనినే రామకృష్ణపరమహంసగారు చాలా అందంగా చెప్పారు. జ్ఞానం అంటే ఏమిటి? ఏదైతే మీరు నేను, నేను అంటున్నారో, ఆ నేను నేను కాదని తెలుసుకోవటమే జ్ఞానం అని చెప్పారు. ఈ వాక్యాలు మీరు శ్రవణం చేస్తే సరిపోదు. యింటికి వెళ్ళిన తరువాత శ్రద్ధగా వీటిని మననం చేయాలి. ఎవరైనా ఎండ్రిన్ తాగినవారిని హాస్పటల్‌కు తీసుకొనివెళితే డాక్టరు ఎండ్రిన్‌ను ఎలా కక్కిస్తాడో అలాగే మనం ఈ వాక్యాలను శ్రద్ధగా శ్రవణం చేసి, మననం చేస్తూ ఉంటే మనం కల్పించుకొన్న వాసనలను, సంస్కారములను, మనలోని బలహీనతలను ఈ వాక్యాలు కక్కిస్తాయి. శ్రద్ధగా వింటే సరిపోదు, ఇంటికి వెళ్ళి జాగ్రత్తగా మననం చేసుకోవాలి. అందుచేతనే భగవంతుడు ఏమి చెప్పాడు అంటే మీ

నామం చేయటం వలన రజోగుణం, తమోగుణంలో ఉన్న మనస్సు పల్చబడి నెమ్మదిగా సత్వగుణంలోనికి వచ్చేస్తుంది. అశాంతిగా ఉన్న మనస్సు శాంతిలోనికి వచ్చేస్తుంది. నామం మీరు ప్రేమ పూర్వకంగా చేయటం వలన ఆత్మసాక్షాత్కారం కలుగుతుంది. ఇది నమ్మినవాడికి సొమ్ము, నమ్మనివాడికి దుమ్ము. ప్రస్తుతం మనం చేయవలసిన సాధన ఏమిటి అంటే మీరు చేసుకొనే పని శ్రద్ధగా చేసుకోండి. స్వధర్మం విడిచిపెట్టవద్దు. పరధర్మంలోనికి వెళ్ళకండి. స్వధర్మం క్షేమాన్ని తీసుకొని వస్తుంది. పరధర్మం ప్రమాదం తీసుకొనివస్తుంది. అనుకరణ పనికిరాదు. వారికి ఉన్నదేదో వారు తింటారు అనుకొంటే అసూయ రాదు. అది మనకు కావాలనుకొన్నప్పుడు అసూయ వస్తుంది. మనస్సును పవిత్రం చేసుకోవటం కంటే, మనస్సును నిగ్రహించుకోవటం కంటే మించిన పని ఈ సృష్టిలో ఏదీ లేదు. ఎప్పుడైతే నీ మనస్సు పవిత్రం అయిందో అప్పుడు నీవు ప్రకృతిలో నుండి విడిపోతావు, నీవు భగవంతుడికి బంధువు అయిపోతావు, భగవంతుడి స్వరూపాన్ని పొందుతావు, అదే కడసారి జన్మ.

## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహ భాషణములు, 20-10-2007, బూరుగుపల్లి)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

మనం భగవంతుడిని తల్లిగా పూజించుకోవచ్చు, తండ్రిగా పూజించుకోవచ్చు. తమిళనాడులో ఎక్కువగా కుమారుడుగా పూజిస్తారు. కుమారుడు అంటే చెడ్డను పోగొట్టేవాడు. బెంగాల్‌లో ఎక్కువగా అమ్మవారిని పూజిస్తారు. గుజరాత్‌లో ఎక్కువగా కృష్ణుడిని ఆరాధిస్తారు. ఒకో ప్రాంతంలో భగవంతుడిని ఒకో రూపంలో ఎక్కువగా ఆరాధిస్తారు. మన దేశంలో ఎక్కువమంది రామనామం చేస్తారు. మనిషి తరించటానికి ఒక్క నామం సరిపోతుంది అని యజుర్వేదంలో ఒకమాట ఉంది. అయితే మనకు వస్తువు విలువ తెలియనప్పుడు ఆ వస్తువు మనకు సమీపంలో ఉన్నా మనం గుర్తించలేము. జపం ఖర్చులేని పని కాబట్టి జపానికి మనం ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వటంలేదు. పూర్వజన్మలలో మనం కొంత సత్కర్మ చేసి ఉంటేగాని జపధ్యానములు చేయాలనే బుద్ధి మనకు కలుగదు. వేగించిన విత్తనం మొలకెత్తదు, అలాగే ఫలకాంక్ష లేకుండా చేసిన కర్మ వలన పునర్జన్మ రాదు. ఇది చట్టం, దీనిని మనం అర్థం చేసుకోవాలి. మీ సాధనలు మీరు చేసుకోవచ్చు కాని సబ్జెక్టును బాగా అర్థం చేసుకోండి. సబ్జెక్టును అర్థం చేసుకోవటంలో పొరపాటు వస్తే మొత్తం విధానం అంతా పొరపాటు అయిపోతుంది. మీకు విధానం తెలిసినా సరిపోదు, శ్రద్ధ లేకపోతే సహనం లేకపోతే జ్ఞానం రాదు అని పరమాత్మ చెపుతున్నాడు. మీరు సత్యం గురించి చెపుతూ ఉన్నా,







మీకు శరణాగతి భావన వస్తుంది. ఆ శరణాగతిభావన వలన మీకు ఆందోళన తగ్గిపోతుంది. ఏదో కారణం వలన ఒక రోజు మీరు బెంగపెట్టుకొన్నారు అనుకోండి ఒక రోజు బెంగ పెట్టుకోవటం వలన 15 రోజులు మీరు పని చేసుకొనే శక్తి తగ్గిపోతుంది. బెంగ పెట్టుకోవటం వలన బెంగ శరీరంతో ఉన్న, మనస్సులో ఉన్న శక్తిని లాగేస్తుంది. జపం చేస్తూ ఉంటే ఆ జపం ప్రతీ చిన్న విషయానికి బెంగ పెట్టుకొనే అలవాటును తగ్గించి శరణాగతి భావనను కలిగిస్తుంది. మన చేతిలో ఏమీ లేదు. ఏమీ లేదన్న సంగతి శరణాగతి ఉంటే మనకు తెలుస్తుంది. శరణాగతి లేకపోవటం వలన మనం ఏదో చేస్తున్నాము, ఏదో ఉద్ధరిస్తున్నాము అని అనుకొంటూ ఉంటాము. నదిలో నీరు ఎలా ప్రవహిస్తుందో అలాగ నీ ఇష్టదైవం పట్ల నీవు చేసే జపధ్యానములు ప్రవహిస్తూ ఉంటే అక్కరలేని డస్టు అంతా పోయి, నువ్వు కల్పించుకొన్నదంతా పోయి నీ హృదయంలో సహజంగా ఉన్న నిజం నీకు ఎరుకలోనికి వస్తుంది. జప ధ్యానముల వలన మిథ్యాభావన పోతుంది, ఆత్మభావన కలుగుతుంది. లేనిది లేనట్లు నీకు తెలుస్తుంది, ఉన్నది ఉన్నట్లుగా నీకు వ్యక్తమవుతుంది. ఎవరితోనైనా సబ్జెక్టు మాట్లాడేటప్పుడు అతిగా మాట్లాడకూడదు. అతిగా మాట్లాడితే అవసరం లేని మాటలు వస్తాయి. మీరు ఉబలాటపడుతున్నారు కాబట్టి ఈ మాటలు చెపుతున్నాము, అసలు మౌనం చాలు. మౌనం అంటే అక్కడ హృదయం హృదయంతో మాట్లాడుతుంది, ఇంక మాటలతో పని ఏముంది. శాశ్వతమైన స్థితిని, పరమాత్మస్థితిని అందించేది మౌనం. అతిగా మాట్లాడకుండా ఉండటం కూడా ఒక వ్రతం.

మీరు శ్రద్ధగా జపం చేసుకోండి. మేము జపం చెయ్యము, ధ్యానం చెయ్యము, గుడికి వెళ్ళము, దేవుడికి నమస్కారం చెయ్యము, ఇవన్నీ అసలు ఎందుకు చెయ్యాలి అని మీరు అంటారు అనుకోండి చివరకు మీరు వ్యసనాలలో పడిపోతారు. మనస్సు ఏదో ఒకటి ఆలోచించకుండా ఉండలేదు. మనస్సు మంచి ఆలోచన వదిలేసింది అనుకోండి, చెడ్డ ఆలోచనలోనికి వెళ్ళిపోతుంది. అందుచేత చేతులతో మంచి పనులు చేయండి, నోటితో మంచిమాటలు మాట్లాడండి, మనస్సుతో మంచి ఆలోచనలు చేయండి. ఎందుచేతనంటే ఆత్మజ్ఞానానికి మంచి పునాదిలాంటిది. మీరు నది ప్రక్కనగాని, కాలువ ప్రక్కన గాని బురద ఉన్నచోట కాలువెయ్యండి, ఆ బురద నెమ్మదిగా మిమ్మల్ని లాగేస్తుంది, ఇంక అందులో నుండి బయటకు రాలేరు. అలాగే మీరు ఎప్పుడైతే మంచిని వదిలేసారో ఒక్కసారే కాకపోయినా నెమ్మది నెమ్మదిగా మీరు చెడ్డలోనికి వెళ్ళిపోయి శుభ్రంగా భ్రష్టులయిపోతారు, ఇంక వాడికి ఈ లోకం లేదు, పరలోకం లేదు. విచారణ చెయ్యటం మానివేస్తే మీ బుద్ధి

మందగించిపోతుంది. జపధ్యానములు, విచారణ, పూజ ఇవి అన్నీ మీరు చెయ్యగలిగినంత వరకు చేసుకోండి, వీటి వలన పునర్జన్మహేతువులు కాలిబూడిద అయిపోతాయి. మీరు విచారణ ఎప్పుడైతే విడిచిపెట్టారో అప్పుడు పాలుకి, నీటికి తేడా తెలియని పరిస్థితిలోనికి అంటే ఇది మంచి, ఇది చెడు అనేటటువంటి విషయం అర్థంకాని పరిస్థితిలోనికి వచ్చేస్తారు. ఇవన్నీ మన మీద ప్రేమకొలది, ఈ జీవకోటి తరించాలని వారిమీద దయతో, సహృదయంతో చెపుతున్నమాటలు, ఇందులో వ్యాపారం లేదు. మీరు నాకు ఏమి ఉపకారం చేస్తారు అనే దానితో సంబంధం లేకుండా నాకు ఉపకారం చేసే శక్తి ఉంటే చెయ్యటం అది సుహృత్ అన్నాడు గీతలో. వాడికి చేయగలిగే శక్తి ఉంది కాబట్టి చేస్తాడు, ఎదుటివారు తిరిగి మనకేదో చేస్తారు అనిమటుకు చెయ్యడు. వాడు మహావిష్ణువు యొక్క దయకు పాత్రుడవుతాడు. కాకినాడ ప్రక్కన సర్పవరం అనే గ్రామం ఉంది, అక్కడ భావనారాయణస్వామి గుడి ఉంది. ఆ గుడి కట్టి 5000 సంవత్సరాలు అయ్యింది. భావనారాయణుడు అని పేరు ఎందుకు వచ్చింది అని అక్కడ పంతులుగారిని అడిగాను. మహావిష్ణువు యొక్క మాయను ఎవరైనా జయించగలరా అని దేవతల సభలో బ్రహ్మదేవుడు అడిగాడట. అప్పుడు నారదుడు లేచి నేను మాయను జయించగలను అని చెప్పాడట. మహావిష్ణువు ఆయనకు పరీక్షలు పెడితే అన్నింటిలోను నారదుడు ఫెయిల్ అయిపోయాడు. ఎటుచూసినా ఫెయిల్ అయిపోతున్నాము అని ఇక్కడ సర్పవరంలో నారదుడు తపస్సు మొదలుపెట్టాడు. గరుత్మంతుడి మీద కూర్చొన్నట్లు మహావిష్ణువును భావన చేసి నారదుడు ధ్యానం చేసాడు. అలా ధ్యానం చేయగా చేయగా మహావిష్ణువు నారదుడికి దర్శనం ఇచ్చి ఆయన మనస్సులో ఉన్న నేను మహావిష్ణువు యొక్క మాయను జయించగలను అనే భావనను తొలగించాడు. అందుచేత నారదుడు ఆ గుడి కట్టారు. మహావిష్ణువు యొక్క మాయను నేను జయించగలను అన్నందుకు నారదుడికి ఇన్ని తిప్పలు వచ్చాయి. నా అనుగ్రహం లేకుండా, నా దయ లేకుండా నా మాయను ఎవరూ జయించలేరు అని పరమాత్మ చెప్పాడు. రామాయణం బొమ్మలలో చూడండి ముందు రాముడు, మధ్యలో సీత, వెనకాల లక్ష్మణుడు ఉంటారు. అక్కడ రాముడు పరమాత్మ, లక్ష్మణుడు జీవుడు, సీత మాయ. మధ్యలో ఉన్న మాయ ప్రక్కకు తప్పకొంటేగాని జీవుడికి పరమాత్మ దర్శనం అవ్వదు.

అమ్మా నీకు చాలా కష్టాలు వచ్చాయి, రాక్షసులు నిన్ను పీడిస్తున్నారు, రావణాసురుడు ఇబ్బందులు పెడుతున్నాడు అని హనుమంతుడు సీతమ్మతో అంటే అయ్యో అని ఆవిడ మీద







పాండురంగడు రాజుగారికి కలలో కనపడి చెప్పాడు. అప్పుడు రాజుగారు కంగారుపడి అతనిని తిరిగి ఆహ్వానించాడు. పుణ్యక్షేత్రాలు ఎలా వచ్చాయి అంటే అనేకమంది మహాత్ములు, మహర్షులు అక్కడ జీవించటం వలన ఆ క్షేత్రాలకు వైభవం వచ్చింది. కాశీకి అంత వైభవం ఎందుకు వచ్చింది అంటే అనేకమంది అక్కడ సాధన చేసి తరించారు. భూమిలో బీజాలు ఉంటాయి. అవి మనకు కనబడవు. వర్షాకాలం వచ్చేటప్పటికి అవి మొలుస్తాయి. అలాగే మనలో రాబోయే జన్మలకు సంబంధించిన బీజాలు ఉంటాయి. అవి మనకు కనబడవు. ఈ శరీరం చనిపోతే కొత్త శరీరం ద్వారా కోరికలు నెరవేర్చుకోవటానికి బాగుంటుంది అని వాసనలు అనుకొంటాయి. జపం నిరంతరం ప్రేమపూరితంగా చేయటం వలన కోరికల యొక్క వేగం తగ్గుతుంది, మనస్సు ఇంద్రియాల ద్వారా బయటకు వచ్చి ప్రకృతిలో కలవకుండా తన ఇంటికి తను వెళ్లిపోయి అక్కడ కరిగిపోతుంది. మనస్సు హృదయంలో కరిగిపోయాక అప్పుడు నీకు నిజమైన జీవితం ప్రారంభమవుతుంది. అంటే ఇప్పుడు మనం జీవించే జీవితం అంతా అబద్ధం అని చెప్పటం. నేను కాలరూపంలో ఉన్నాను అని భగవంతుడు గీతలో చెప్పాడు. మనం కాలాన్ని వేస్టు చేస్తున్నాము అంటే భగవంతుడిని అగౌరవపరచినట్లే. మీరు భక్తితో పుష్పాన్ని, పత్రాన్ని, తోయాన్ని ఇస్తే నేను స్వీకరిస్తాను అని భగవంతుడు చెప్పాడు. భగవంతుడి మీద మనకు విశ్వాసం లేకపోవటం వలన ఈ మాటలు అన్నీ అబద్ధం అనిపిస్తుంది.

భగవంతుడు చెప్పినట్లు మనం జీవించటం లేదు. ఆయన చెప్పినట్లు జీవిస్తే ఆయన మనకు అనుభవంలోనికి వస్తాడు. ఆయన మీద విశ్వాసం లేకపోవటం వలన ఆయన చెప్పినట్లుగా మనం జీవించటం లేదు. ఆయన చెప్పినట్లు జీవిస్తే ఆయన అనుగ్రహానికి పాత్రులవుతాము. భగవంతుని ప్రీత్యర్థం ఏ పని చేసినా అది యజ్ఞంతో సమానము. యజ్ఞ భావనతో మనం పనిచేస్తే మన బుద్ధిలో ఉన్న దోషాలు అన్నీ కాలిబూడిద అయిపోతాయి. నేనే గమ్యం, నేనే మార్గం అనుకొంటూ లోకానికి సంబంధించిన గొడవలు అన్నీ వదిలేసి నిరంతరం నన్నే స్మరించుకొంటూ ఉంటే, నా పాదాలను ఆశ్రయిస్తే నీ బుద్ధిలో ఎన్ని దోషాలు ఉన్నా, ఎంత పెద్ద పాపరాశి ఉన్నా దానినంతా కాల్చిబూడిద చేసి, నీ మనస్సును పవిత్రం చేసి, నీకు మోక్షాన్ని ఇచ్చే బాధ్యత నాది అంటున్నాడు పరమాత్మ, గడ్డిమేటు అంత ఆస్తి సంపాదించుకొన్నా, ఆవగింజ అంత విశ్వాసం లేకపోతే మీ ఆస్తి మీకు మోక్షాన్ని ఇవ్వలేదు. నీకు ఆయుర్దాయం ఇచ్చాడు, భగవంతుని దయను పొందటానికి జీవిస్తే కొత్త వాసనలు రావు, పాత వాసనలు నశిస్తాయి. బాగా వేడిగా ఉన్న నీరు ఫేన్ కింద పెడితే ఎలా చల్లారిపోతుందో అలాగ మీరు, నిరంతరం

అప్పుడు అక్కరలేని తలంపులు అన్నీ ఆగిపోతాయి. నీరు లేకపోతే చెఱువుకు విలువ ఏమిటి? భగవంతుడికోసం జీవించకపోతే ఇంక ఆ జీవితం ఎందుకు? భగవంతుడిని పొందటానికి జీవించు. భగవంతుడిని పొందటానికి జీవించకపోతే నీరులేని నదిలాగ, నీరులేని చెఱువులులాగ మీ జీవితాలు డ్రై అయిపోతాయి, వ్యర్థమైపోతాయి. ఏదో యాంత్రికంగా జీవిస్తారు తరువాత చనిపోతారు అంతే. భగవంతుని సంకల్పం మీద నిజంగా మీకు గౌరవం ఉంటే అశాంతిరాదు, మీకు గౌరవం లేదు కాబట్టే అశాంతి వస్తోంది. మీ ఇంటికి బంధువులు వస్తే ఎంత ఇష్టంగా, ఎంత గౌరవంగా నిండు మనస్సుతో ఆహ్వానిస్తారో అంత ఇష్టంగా అంత గౌరవంగా భగవంతుడిని మీ హృదయంలోనికి ఆహ్వానించాలి. భగవంతుడి నామాన్ని శ్రద్ధగా చేసి ఆత్మజ్ఞానం పొందిన భక్తులు ఉన్నారు. ఓ పాండురంగా! నిన్ను స్మరించటంలో, నా మనోదేహములు నీకు అర్పించటంలో ఏదైతే నేను, నేను అంటున్నానో ఆ నేను నాకు తెలియకుండానే పోయింది అన్నాడు తుకారామ్. దానితో యుద్ధం చేసి పోగొట్టుకోలేదు ఆ భక్తి ప్రవాహంలో, ప్రేమ ప్రవాహంలో దేహాత్మబుద్ధి ఎప్పుడు పోయిందో నాకు తెలియదు అని చెప్పాడు. మీరు కర్మమార్గంలో ఉన్నా, భక్తిమార్గంలో ఉన్నా మీకు ప్రేమ లేకపోతే, మనస్సు పవిత్రం అవ్వకపోతే తూకం పెరగదు. ఈశ్వరుడిపట్ల మీకు ఉన్న ప్రేమ సాధనలో, మాటలో, పనిలో కనబడాలి. కొంతమంది చేసే ధ్యానం ఎలా ఉంటుంది అంటే టైము ఎప్పుడు అవుతుందా అని గడియారం చూసుకొంటూ ఉంటారు, ధ్యానం ప్రేమపూరితంగా, భక్తిపూరితంగా ఉండాలి. ఎవరిని తెలుసుకోవటానికి ధ్యానం చేస్తున్నారో అసలు వాడు ఉన్నాడనే విశ్వాసం మీకు లేకపోతే మీరు ధ్యానం చేసినా చేయనివారితో సమానము. మీకు భగవంతుని పట్ల ఉన్న ప్రేమ నిజమైతే, భక్తి నిజమైతే ఆవు, దూడ మీద ఉన్న మాయను ఎలా నాకుతుందో అలాగ మీ కామక్రోధాలను, రాగద్వేషాలను నాకుతాడు, వాడు పరమాత్మ. అంటే ప్రేమకు ఆయన లొంగుతాడు.

విష్ణుభక్తులను ఆళ్వార్లు అంటారు. ఆళ్వార్లకు భక్తితోపాటు పాండిత్యం కూడా ఎక్కువగా ఉంది. కాంచీపురంలో ఉన్న ఒక ఆళ్వారు పెరుమాళ్ళ మీద బాగా కవిత్వం చెప్పేవాడు. కాంచీపురం రాజుగారు నామీదకూడా కవిత్వం చెప్పమని అడిగాడు. నేను భగవంతుడిమీద తప్ప ఎవరిమీద కవిత్వం చెప్పనని నియమం పెట్టుకొన్నాను, మీ మీద గౌరవం లేకకాదు, నేను ఎవరి మీద కవిత్వం చెప్పను, మీరు డబ్బు ఇచ్చినా చెప్పను అన్నాడు. అయితే దేశం విడిచిపెట్టి వెళ్ళిపో అన్నాడు రాజుగారు. నా భక్తుడు వెళ్ళిపోతే నేను కూడా వెళ్ళిపోతాను అని







ఆవిడ జాలిపడలేదు. ఎవడు చేసుకొన్న కర్మ వాడు అనుభవించవలసిందే. లక్ష్మణుడిని అనరాని మాటలు అన్నాను, దూషించాను, ఆ ఖర్మ ఇప్పుడు అనుభవిస్తున్నాను అని చెప్పింది. నన్ను రావణాసురుడు బాధలు పెడుతున్నాడు అని నువ్వు అంటున్నావు. రావణాసురుడు కాదు, నేను చేసుకొన్న కర్మ రావణాసురుడి రూపంలో బాధపెడుతోంది అని సీతమ్మ అంటోంది. ఎవరినో తిట్టటం ఎందుకు, మనం చేసిన దోషాలు ఈ రూపంలో అనుభవిస్తున్నాము అని చెప్పింది. కొంతమందికి దైవచింతన ఉండదు. 24 గంటలు ప్రకృతి గొడవలే. అటువంటి గొడవలలోనికి వెళ్ళవద్దు. ప్రకృతి మనుషులతో స్నేహాలు చెయ్యకండి అని చెప్పి ఆగలేదు ముందు జాగ్రత్తకోసం ఆ గాలి కూడా మీకు తగలనివ్వకండి అని రామకృష్ణుడు చెప్పాడు. లౌకికులతో స్నేహం చాలా ప్రమాదం, వారి బుద్ధి వంకరగా ఉంటుంది. మూగవాడు ఎలాగైతే మాట్లాడలేడో, గుడ్డివాడు ఎలాగైతే చూడలేడో అలాగే ముముక్షత్వం లేనివాడికి మోక్షం విలువ కూడా తెలియదు అని జ్ఞానేశ్వర్ చెప్పారు. మూగవాళ్ళు మాట్లాడుతూ ఉంటే చెవిటివాళ్ళు వింటున్నారట, అలా ఉంది మన పరిస్థితి, ఇవి రెండూ సున్నలే, ముముక్షత్వం ఉన్నవాడికే మోక్షం విలువ తెలుస్తుంది. సత్పురుషుల బుద్ధి తేటగా ఉంటుంది, అవును అంటే అవును, కాదంటే కాదు. లౌకికులబుద్ధి కలగాపులగంగా ఉంటుంది. అవును అని చెప్పరు, కాదు అని చెప్పరు, మనలను విసిగించేస్తారు. వారి దృష్టిలో అవి అన్నీ తెలివితేటలు. మీ శరీరం చనిపోకముందే, శరీరంలో ప్రాణం ఉండగానే ఈ గుణాలకు, ఈ వికారాలకు దూరంగా కనుక నువ్వు ఉండగలిగితే నీ శరీరం స్మశానానికి వెళ్ళకముందే, ఈ శరీరంలో ఉండగానే నీవు ముక్తిసుఖాన్ని అనుభవించవచ్చు అని జ్ఞానేశ్వర్ చెప్పారు.

## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 01-11-2007, జిన్నూరు)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

మీరు బాగా చదువుకోవాలని అనుకొంటే చదువు ఒక్క రోజులో వచ్చేయదు, దానికి చాలా కష్టపడాలి. మీరు ధనం సంపాదించాలి అనుకొంటే ఒక్క రోజులో ధనవంతులు అవ్వలేరు, దానికి కష్టపడాలి. అలాగే భక్తి సంపాదించాలంటే భక్తి ఒక్క రోజులో వచ్చేయదు, మన నిదానంలో మనం ఉండి శ్రద్ధగా దీర్ఘకాలం ప్రయత్నం చేస్తే భక్తి అభివృద్ధి అవుతుంది. వారు అలా ఉన్నారు, వీరు ఇలా ఉన్నారు అని మనం అనుకరణ చేయకూడదు, అనుకరణ పిరికివాడి లక్షణం. మిషనువాడికి బట్టలు కుట్టటానికి ఇచ్చినప్పుడు మన ఆది ఇస్తాముగాని ఇతరుల ఆది ఇవ్వము కదా. అలాగే మనం ఏదైనా చేసేటప్పుడు మన పరిస్థితులు ఏమిటి

అని చూసుకోవాలి, మన పరిస్థితులు చూసుకోకుండా ప్రతీ చిన్నవిషయానికి ఇతరులను అనుకరిస్తూ ఉంటే మీకు ధైర్యం తక్కువ, మీకు ఆత్మవిశ్వాసం లేదు అని అర్థం. మొక్కను పెంచేటప్పుడు మనం చాలా జాగ్రత్తగా పెంచుతాము అలాగే భక్తిని జాగ్రత్తగా పెంచుకొంటూ రావాలి. మన ప్రారబ్ధం బాగాలేక భక్తిలేనివారితో స్నేహాలు కుదిరినాయి అనుకోండి మనం సంపాదించుకొన్న భక్తికూడా పోతుంది. అందువలన బహుజాగ్రత్తగా ఉండాలి. బహుజన్మల కృషి వలనకాని భక్తి కుదరదు అని పరమాత్మ చెప్పాడు. మనకు మోక్షం పొందాలి అనే కాంక్ష ఉంటే, మోక్షకాంక్ష అభివృద్ధి అయ్యేకొలది మన సాధనతో పని లేకుండా భోగకాంక్ష తగ్గిపోతుంది. మాంసం, చేపలు తినేవారు కూడా కుళ్ళిపోయిన కుక్క మాంసం తిందామని అనుకోరు అలాగే మోక్షకాంక్ష నిజమైతే నీ మనస్సు భోగకాంక్ష మీదకు వెళ్ళదు, కావాలని నిగ్రహించుకోవటం కాదు అసలు నీ మనస్సు అటు వెళ్ళదు. మనం శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలి. మనం బాగుపడినా, పాడైపోయిన దానికి మన మనస్సే కారణం, అది మనం గ్రహించటం లేదు. మనస్సు మన కంట్రోల్‌లో లేనప్పుడు వెయ్యికోట్ల డబ్బు ఉన్నా ప్రయోజనం లేదు. డబ్బు కంటే, యశస్సుకంటే, గౌరవాల కంటే మనస్సు గొప్పది. మన మనస్సును మనం స్వాధీనం చేసుకొంటే ఇక్కడ సుఖపడతాము, చనిపోయిన తరువాత సుఖపడతాము ఎందుచేతనంటే ఈ శరీరం చనిపోయిన తరువాత మనస్సు మన కూడా వస్తుంది. మరణానంతరం మన కూడా వచ్చే మనస్సును బాగుచేసుకోవాలనే శ్రద్ధ మనకు లేదు. బట్టలు చిరిగిపోతే చాలా బాధపడతాము కాని మనస్సు పాడైపోతోంది దానిని బాగుచేసుకోవాలనే తపన ఎవరికి లేదు. మనస్సు పాడైపోతే మనం పతనమవుతాము అని మనకు తెలియటంలేదు. బట్టలకు ఇచ్చే విలువ కూడా మనస్సుకు ఇవ్వటంలేదు. మనస్సు యొక్క ప్రాముఖ్యత మనకు తెలియటం లేదు. ముందు సరస్వతీ కటాక్షం, తరువాత లక్ష్మీ కటాక్షం రావాలి. ముందు డబ్బు వస్తే అక్కరలేని అలవాట్లు పెంచుకొంటాము, భోగాలు పెంచుకొంటాము, ఆ డబ్బు మన మనస్సును పాడుచేస్తుంది. శరీరానికి చావు వచ్చే రోజుకు జీవుడు శుభ్రంగా పాడైపోయి, చివరకు చీకటిలోకాలకు వెళతాడు.

భగవంతుడు కర్మకు చాలా విలువ ఇచ్చి చెప్పాడు. బ్రాహ్మీస్థితిని పొందినవాడు కర్మను విడిచిపెట్టడు, వాడిని కర్మ విడిచిపెట్టేస్తుంది. పనిమానివేస్తే జ్ఞానం వస్తుందని చాలామంది అనుకొంటున్నారు, పనిమానేస్తే జ్ఞానంరాదు, సోమరితనం వస్తుంది. మనం చేసుకొనే పనిని మనం చేసుకోవాలిగాని ఎవరో చేస్తున్నారని చేయకూడదు. డాక్టరు చేసేపని డాక్టరు



- 7A -



వచ్చినా, బంధువులు, కుటుంబసభ్యులు, విరోధులు నీకు ఎన్ని ఇబ్బందులు తీసుకొని వచ్చినా ఇవి అన్నీ వస్తే రానియ్యి జ్ఞానం అనే మందు నీ దగ్గర ఉన్నప్పుడు వాటిగోల నీకేల అన్నాడు భగవంతుడు. జ్ఞానం ఉంటే నీకు ఎన్ని సమస్యలు వచ్చినా ఇబ్బంది లేదు, జ్ఞానం లేనివాడికి చిన్న సమస్య కూడా పెద్ద సమస్యగా కనబడుతుంది.

కలియుగంలో ప్రతీవాడికి దేహం అంటే చాలా ఇష్టం. ఈ దేహం కోసం చాలా డబ్బు ఖర్చు పెడతారు కాని జీవుడు పవిత్రం అవ్వటానికి ఏమీ చెయ్యరు. ఇంట్లో ఎవరైనా చనిపోతే గోలగోల, ప్రతీ మనిషి కొత్తగా చనిపోడు, చచ్చి పుడతాడు, ఈలోపు వాడి శవం భూమిమీద తిరుగుతూ ఉంటుంది. ప్రారబ్ధాన్ని బట్టి ఇంట్లోవారు సిద్దమవుతారు. బతికి ఉండగా వారికి సేవ చేయాలి తరువాత వారి టైము అయిపోయింది వెళ్ళిపోయారు అనుకోవాలి. మనం కూడా వారిలాగే ఏదో రోజున వెళ్ళిపోతాము అని గుర్తు ఉంటే మనకు దుఃఖం రాదు. బతికి ఉన్న వారి గురించి వారికి ఇంకా చావురాలేదని ఏడవకండి, చనిపోయిన వారి గురించి అప్పడే పోయారని ఏడవకండి. ఇది సాధకుడి లక్షణం, భక్తుడి లక్షణం. చనిపోయిన వారి గురించి మనం దుఃఖపడితే ఈశ్వరసంకల్పాన్ని అగౌరవపరచినట్లు అవుతుంది. జ్ఞానం రావాలంటే మనం భగవంతుని సంకల్పాన్ని గౌరవించాలి. కొంతమంది భగవంతుడి సంకల్పానికి విరుద్ధంగా అసలు పెదాలు కూడా కదపరు, అప్పుడు లోపల వాడికి అశాంతిగా ఉన్నా దానిని భరించే శక్తి భగవంతుడు ఇస్తాడు. మీకు ఏదైనా ఐశ్వర్యం వచ్చింది అనుకోండి అది భగవంతుని దయవలన వచ్చింది కాని మీరు ఏమనుకొంటున్నారు అంటే మా తెలివితేటల వలన వచ్చింది అనుకొంటున్నారు. మీకంటే తెలివైనవారు చాలామంది ఉన్నారు కదా వారికి ఐశ్వర్యం ఎందుకు రావటం లేదు. ఎవరైనా ఐశ్వర్యవంతులు అయ్యారు అనుకో భగవంతుని దయ వలన వారు ఐశ్వర్యవంతులు అయ్యారు అనుకొంటే, వారి ఐశ్వర్యం వారి దగ్గరే ఉండనివ్వండి అనుకొంటే నీకు అసూయ ఏమిటి అంటున్నాడు పరమాత్మ. ఎంత వండర్‌ఫుల్‌గా ఉందో చూడండి. చనిపోయిన తరువాత ఏదో ఒకటి అవుతాము ముందు సబ్జక్టును ఎంజాయ్ చేయండి. వారికి డబ్బు ఉంటే ఉండనివ్వండి, పది పిహెచ్‌డిలు ఉంటే ఉండనివ్వండి నీకు నష్టం ఏమిటి? అవి నీకు కావాలని అనుకోవటం వలన నీకు అసూయ వస్తోంది కాని నీకు కోరిక లేనప్పుడు నీకు అసూయ ఏమిటి? ఉన్నది బ్రహ్మమే.

నీకు అక్కరలేని తలంపులు వస్తూ ఉంటాయి. ఇటువంటి తలంపులు వస్తున్నాయి ఏమిటి అని అనుకొంటావు. నీవు నామం చేయగా చేయగా నీవు పవిత్రుడవు అవుతావు,

బయటకు రాకుండా ఎవడికి భగవదనుభవం కలుగదు. ఈ శరీరమే నీది కానప్పుడు ఇంక ఏదీ నీది కాదు. హైదరాబాద్‌లో ఒక ప్లీడరుగారు ఉండేవారు. నేను డబ్బు ఎక్కువ ఇస్తాను, మీరు నా తరపున వాదించండి అని అంటే ఆయన భగవంతుడి పేరు ఎత్తేవారు కాదు, నేను పిల్లలు, మనవలతో ఉన్నాను, ఇలా తప్పడుగా వాదించటం వలన వారు పాడైపోతారు, అందుచేత నన్ను వదిలేయండి అని డైరెక్టుగా చెప్పేవారు. నీవు ధర్మాన్ని వదిలేసినప్పుడు తాత్కాలికంగా బాగానే ఉంటుంది కాని తరువాత వచ్చే ఇబ్బందులు ఉంటాయి. అన్నింటికి అతీతంగా ఒక శక్తి ఉంది. వ్యక్తి లేడు కాని శక్తి ఒకటి ఉంది అది మనం గుర్తించాలి. ఆ వ్యక్తి ఉన్నాడని మనం అనుకొంటున్నాము కాబట్టి మీ సాధన, మీ దుకాణం ఏదో మీరు మొదలు పెట్టండి. ఏది ఎప్పుడు ఎలా జరగాలో నిర్ణయించేది ఆ శక్తే. నువ్వు అంటూ లేవు. మనలను ఆడించేవాడు లేడు అనుకొంటున్నాము, మనం ఉన్నాము అనుకొంటున్నాము, ఇదే మాయ. మీకు ఏది వచ్చినా అది భగవంతుని దయ అనుకోండి. ఈ సృష్టి అంతా భగవంతుని సంకల్పాన్ని బట్టి నడుస్తోంది.

కొంతమంది భక్తులు భగవంతుని ఏమీ అడగరు. ఏదైనా కోరుకో అని ప్రహ్లాదుడిని నరసింహస్వామి అడిగితే నాకు ఏమీ వద్దు అని అంటాడు. ఏదైనా కోరుకొంటే అది వ్యాపారం అవుతుంది కాని భక్తి అవ్వదు. మనం పని ద్వారా భగవంతుడిని ఆరాధించాలి. ఈ ప్రపంచంలో ఉన్న భూమి అంతా నాకే కావాలి, అన్నీ నాకే కావాలి అని అనుకొంటూ ఉంటే ఇలా కొన్ని జన్మల తరువాత మనమే రాక్షసులుగా తయారవుతాము. జీవుడు లేనే లేడు ఉన్నట్లు నీకు అలా అనిపిస్తోంది. ఇప్పుడు ఎవడైతే ఉన్నాడు అని నీవు అనుకొంటున్నావో వాడు స్వతంత్రుడు కాదు, పరతంత్రుడే. మనం ఏ పని చేసినా భగవంతుని దయను పొందటానికి చేస్తున్నాము అనుకోండి, ఆయన కోసమే జీవిస్తున్నాము అనుకోండి ఒకవేళ జీవుడు ఉన్నా వాడు కరిగిపోతాడు. అంతటా నారాయణ స్వరూపం చూసేవాడికి ప్రత్యేకం. దేవాలయం అక్కరలేదు. అంతటావ్యాపించి ఉన్న వస్తువు తన హృదయంలోనూ ఉంది కాబట్టి తన హృదయంలో ఉన్న వస్తువును అనుభవిస్తాడు కాబట్టి వాడికి ప్రత్యేకంగా దేవాలయానికి వెళ్ళవలసిన పని లేదు. మనకు దేవాలయం అవసరం ఉంది. నీవు ఏ పని అయితే చేస్తున్నావో అక్కడ మనస్సు పెట్టి చేస్తే నీకు అనవసరమైన తలంపులు రావు. పని ద్వారా భగవంతుని ఉపాసన చేస్తూ ఉంటే ఉన్నది ఉన్నట్లుగా నీకు వ్యక్తమౌతుంది. కేన్సర్ జబ్బు తగ్గిపోయే టాబ్లెట్స్ నీ దగ్గర ఉన్నాయి అనుకో, ఆ జబ్బు వస్తే నష్టం ఏమిటి? నీకు భయం ఎందుకు? అలాగే నీకు ఎన్ని కష్టాలు, నష్టాలు వచ్చినా, నీ జీవితంలో ఎన్ని సమస్యలు







చేయాలి, ఇంజనీరు చేసేపని ఇంజనీరు చేయాలి. అంతేగాని ఇంజనీరు చేసే పని డాక్టరు చేయకూడదు, డాక్టరు చేసే పని ఇంజనీరు చేయకూడదు. ఎవరు ఏ రంగంలో ఉంటే ఆ పనిని శ్రద్ధగా చేసుకోవాలి, అది స్వధర్మం. నీ ప్రవృత్తినిబట్టి ఏ పని అయితే కష్టపడకుండా సహజంగా చేయగలవో ఆ పని మానేసి నీకు తెలియకపోయినా ఎదుటివారు చేసేపని నీవు చేద్దామనుకొంటే అది పరధర్మం. నీవు స్వధర్మాన్ని ఆచరిస్తూ నూరు సంవత్సరాలు జీవించు. ఈ సబ్జక్టు కృష్ణుడు ఎందుకు చెప్పాడు అంటే అర్జునుడు ఆయుధాలు తెచ్చుకొన్నాడు, యుద్ధం చేయటానికి వచ్చాడు. తాతగారు, గురువుగారు వీరినందరిని చంపటం ఎందుకు అని యుద్ధం మానేస్తాను అన్నాడు. నీవు క్షత్రియుడవు, యుద్ధం చేయటం నీ ప్రవృత్తి, అది నీ స్వధర్మం, నేను నిన్ను రమ్మని చెప్పలేదు, నీవే నన్ను సహాయం చేయమని అడిగావు, సారథిగా ఉంటానని చెప్పాను. ఆయుధాలు అన్నీ దగ్గర పెట్టుకొని ఇప్పుడు యుద్ధం చేయను అంటున్నావు. నీ స్వభావం, నీ ప్రవృత్తి యుద్ధం చేయించి తీరుతుంది. ఎవరో మంత్రాలు చదువుతున్నారు అని నేను కూడా చదువుతాను అని నీ పని మానేసి అక్కడకు వెళతావు అనుకో, పరధర్మానికి వెళతావు అనుకో, ఇక్కడ కృష్ణుడు ఏమని చెప్పాడు అంటే నదికి వరద తీవ్రంగా ఉన్నప్పుడు ఎదురు ఈదటం ఎటువంటిదో నీవు స్వధర్మాన్ని విడిచిపెట్టి పరధర్మంలోనికి వెళ్ళటం కూడా అటువంటిదే, నీకు కాళ్ళు చేతులు లాగుతాయి కాని ఒక జానెడు దూరం కూడా ముందుకు వెళ్ళలేవు. నీ స్వభావానికి అనుకూలంగా పని చేయాలి కాని నీ స్వభావానికి వ్యతిరేకంగా పని చేయలేవు, ఒకవేళ చేసినా అది ముందుకు సాగదు, డాక్టరు అయితే చాలా డబ్బు వస్తుందని ఇంజనీర్లు ఆ పని చేస్తాము అంటే ఎలా కుదురుతుంది, చాలామంది మనుషులను చంపేస్తారు. అందుచేతనే ఎవరి పనివారు చేసుకోవాలి అని మన పెద్దలు చెపుతూ ఉంటారు. కొంతమంది ఎలా ఉంటారు అంటే పదిమంది మనుషులను చంపేసి ఇంటికి వచ్చి స్నానంచేసి భోజనం చేసి హాయిగా పడుకొంటారు. వారు అలా హాయిగా ఉన్నారని నీవు ఒక మనిషిని చంపి అలా హాయిగా ఉండగలవా? వారికి అలా మనుషులను చంపటం అలవాటు అందుచేత వారికి ఏమీ అనిపించదు. వేడినీళ్ళు చల్లారాలంటే ఫేన్ కింద పెడతాము అలాగే నీవు భగవంతుడి నామంతో నీ మనస్సును చల్లబరచు. నీకు ఇష్టమైన భగవంతుడి నామాన్ని తీసుకొని నిరంతరం స్మరించుకో. నీవు యాంత్రికంగా చేయవద్దు, ప్రేమపూర్వకంగా చెయ్యి. రాముడిది ధర్మావతారం, కృష్ణుడిది ప్రేమావతారం.

మీరు ధనవంతులు అయి ఉండవచ్చు, విద్యావంతులు అయి ఉండవచ్చు, మీకు

పెద్ద పెద్ద పదవులు ఉండవచ్చు కాని భక్తితత్వం, ప్రేమతత్వం లేకపోతే మీరు బతికి ఉన్నా చనిపోయిన వారితో సమానము, ఒకటి లేని సున్నలతో సమానము అన్నాడు పరమాత్మ. ప్రేమలేని జీవితం, భక్తిలేని జీవితం వ్యర్థం. కొంతమందికి సమాజం మీద ప్రేమ ఉండదు, ఇంట్లోవారిమీద కూడా ప్రేమ ఉండదు. ఇంట్లో వారికి రోగం వస్తే పట్టించుకోరు, వారికి రోగం వస్తే హైదరాబాద్ వెళ్ళిపోతారు. సమాజంమాట వదిలేయండి కనీసం ఇంట్లో వారిని కూడా ప్రేమించరు అటువంటి జీవితాలు వ్యర్థం అని చెపుతున్నాడు. భగవంతుడు చెప్పిన మాటలను అర్థం చేసుకొని ఆ రకంగా జీవిస్తే నీ జీవితం సద్వినియోగం అవుతుంది, ఈ లోకంలో సుఖపడతావు, మరణానంతరం మోక్షసుఖాన్ని పొందుతావు. భగవంతుడి నామాన్ని ప్రేమపూరితంగా చేయటం వలన ఫేన్ కింద వేడినీరు పెడితే ఎలా చల్లారిపోతుందో అలాగ నీ మనస్సు చల్లారటమే కాదు నీకు ఆత్మజ్ఞానం కలుగుతుంది. ఇల్లు విడిచిపెట్టి అరణ్యాలకు వెళ్ళి తపస్సులు చేస్తున్నారు కదా, వారు ఏ స్థితిని పొందుతున్నారో నీవు నామం ప్రేమగా చేయటం వలన అదే స్థితిని పొందుతావు, ఆత్మజ్ఞానాన్ని పొందుతావు, అలాగ నామదేవ్ పొందాడు. మనం విగ్రహారాధన చేయవచ్చు కాని ఆ విగ్రహానికే పరిమితం అవ్వకూడదు. నీవు తెలివైనవాడివి అయినా, మంచివాడివి అయినా, ఏవో సాధనలు చేస్తున్నా ఇవి అన్నీ మంచివే కాని వీటి వలననే భగవంతుడు నీకు తెలియబడడు. ఆత్మజ్ఞానం అనేది భగవంతుడు మనకు బహుమతిగా ఇవ్వాలిగాని మన తెలివితేటల వలన రాదు. రమణ మహర్షి, రామకృష్ణ పరమహంస వీరికి జ్ఞానం ఎలా వచ్చింది, పెద్ద పెద్ద తపస్సులు చేసారా? అది భగవంతుడు వారికి ఇచ్చిన బహుమతి. భగవంతుడు మనకు తెలియబడితే మనం తెలుసుకోగలము కాని మనకు మంచి గుణాలు ఉన్నాయి అందుచేత తెలియబడక ఏమి చేస్తాడు అని అనుకొంటే అసలు తెలియబడడు. నీకు లోకానికి సంబంధించిన ఎన్ని వైభవాలు ఉన్నా, ఎంత ధనం ఉన్నా బ్రహ్మసాక్షాత్కారం లేకపోతే నీవు తూకానికి రావు.

మనకు భగవంతుడి మీద గౌరవం లేదు, విశ్వాసం లేదు, ఆయన తెలియబడాలి అనుకొంటాము అది సాధ్యం కాదు. భగవంతుడు మనలో అంతర్యామిగా ఉన్నాడు. నీ మనస్సులో ఏముందో ఆయనకు తెలియదా? మనం గుడికి వెళ్ళి దేవుడిని చూచి వస్తున్నాము. గుడిలో ఉన్న దేవుడు మన హృదయంలో అంతర్యామిగా ఉన్నాడు కాని ఆయన మనకు కనబడటం లేదు. మన దేహాన్ని దేవాలయంగా చేసుకొంటే ఆయన మనకు కనబడతాడు. మీ హృదయంలో అంతర్యామిగా ఉన్న వాడిని నేనే అని పరమాత్మ గీతలో చెప్పాడు. ఆయన




- 8A -



మనిషిలోనే కాదు, చీమలో, దోమలో, ఏనుగులో సమస్త జీవుల హృదయాలలో ఉన్నాడు. కాని మనం మనుషులను ఒకరకంగా చూస్తాము, జంతువులను ఒక రకంగా చూస్తాము. జ్ఞాని అలా కాదు అందరి హృదయాలలో అంతర్యామిగా ఉన్న వాడినే చూస్తాడు. అందుచేత ఆయనకు రాగద్వేషములు పుట్టవు. మీరు రాగద్వేషములు తగ్గించుకొంటూ ఉంటే రోజులు సుఖంగా వెళ్ళిపోతాయి. మీరు అన్నీ తెలుసుకొంటున్నారు, మీకు బతకటం తెలుసా? బతకటం అంటే ఏరకంగా బతికితే మీకు ఆత్మజ్ఞానం కలుగుతుందో ఆ రకంగా బతకటం. పూజ, పూజ అంటూ మన సాధనను కేవలం పూజగదికి పరిమితం చేయకూడదు. మీరు పూజ చేసుకోవచ్చు, మంచిదే. కాని మనం మాట్లాడేమాట, మనం చేసే పని, మనకు వచ్చే ఆలోచన ఇవి అన్నీ భగవంతుని అనుగ్రహం సంపాదించటానికి అనుకూలంగా ఉండాలి, అలా అనుకూలంగా ఉండటమే సాధన. నామాన్ని ప్రేమపూరితంగా చేస్తారు అనుకోండి దాని వలన వచ్చే శాంతిని మీరు భరించలేరు. భగవంతుని నామంతో మీ మనస్సును నిర్మలం చేయండి, కూల్ చేయండి. ఎప్పుడైతే మీ మనస్సు కూల్ అయిందో, నిర్మలం అయిందో మీకు రాగద్వేషములు పట్టవు. ఈ శరీరం అటుఇటు తిరుగుతున్నప్పుడే అంతర్యామిగా ఉన్న పరమాత్మ దర్శనం అవ్వాలి లేకపోతే మరణానంతరం మనం ఏదో లోకాలకు వెళ్ళవచ్చు, మనం ఎక్కడికి వెళ్ళినా అవి సాధనకు పనికి వచ్చే లోకాలు కాదు, సాధన చేయాలంటే తిరిగి ఈ భూమి మీదకు రావలసిందే.

కొంతమంది చాలా గర్వంగా ఉంటారు, ఎందుకు గర్వపడుతున్నారో తెలియదు. ఈ విశాలమైన ప్రపంచంలో మనం ఎంత, దేనిని చూసుకొని గర్వపడతాము. పరమాత్మ మనలో అంతర్యామిగా ఉన్నాడు, ఈ సృష్టి అంతా వ్యాపించి ఉన్నాడు. వాడి దయ సంపాదించు. గాలి, నీరు, నిప్పు ఎటువంటివో మనం నేను నేను అంటున్నాము కదా ఈ నేను కూడా ప్రకృతే. ఈ నేనును విడిచిపెట్టిన వాడు ప్రకృతిని దాటి నారాయణ స్వరూపాన్ని పొందుతాడు. భగవంతుని దయ లేకుండా మనం ఈ నేనును అతిక్రమించలేము. మీకు ఎప్పుడైనా భగవంతుడు గుర్తుకువస్తున్నాడు అనుకోండి మేము ఏదో సాధన బాగా చేస్తున్నాము, భగవంతుడు గుర్తుకు వస్తున్నాడు అని అనుకోవద్దు. ఆయన దయ లేకపోతే ఆయన మనకు గుర్తుకురాడు, మనం చేసే సాధన ఎంత? ఆయన దయ వలననే ఆయన మనకు గుర్తుకు వస్తున్నాడు, అది మన తెలివితేటల వలన కాదు అని మనకు తెలియాలి. వాడు ఎంత ధనవంతుడు అయినా, ఎంత గొప్పవాడు అయినా ఈ నేను, నాది అనే వాటిలో నుండి

| సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు | | |
|---|---|---|
| డిసెంబర్ | 9 | గొరగనమూడి, జ్ఞానానంద ఆశ్రమం |
| డిసెంబర్ | 13 | పాలమూరు |
| డిసెంబర్ | 17 | భీమవరం, తాడిమళ్ల జగన్నాధస్వామి కళ్యాణ మండపం |
| డిసెంబర్ | 20 | కాపవరం, గీతాజయంతి, గీతామందిరం |
| డిసెంబర్ | 21 | అత్తిలి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి గుడి |
| డిసెంబర్ | 25 | భగవాన్ జయంతి, జిన్నూరు, శ్రీ రమణ క్షేత్రం |
| డిసెంబర్ | 26 | భీమవరం, త్యాగరాజ భవనం |
| జనవరి | 1 | ఏలూరు, వెంకటేశ్వరస్వామిగుడి ప్రాంగణం, సా॥ గం॥ 5-00లకు |



# జిన్నూరు శ్రీ రమణక్షేత్రంలో భగవాన్ శ్రీ రమణ మహర్షి 128వ జయంతి మహోత్సవములు

## 25-12-2007 మంగళవారం

ఉ॥ గం॥ 6-00ల నుండి **సద్గురు దర్శనం**

ఉ॥ గం॥ 8-00ల నుండి **భగవాన్ పూజ శ్రీ రమణక్షేత్రంలో**

ఉ॥ గం॥ 10-00ల నుండి
మ॥ గం॥ 12-00ల వరకు } **ప్రసాద వినియోగం**

మ॥ గం॥ 12-00లకు **శ్రీ నాన్నగారు ఆశ్రమమునకు రాక**

మ॥ గం॥ 2-00లకు **సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు**



అరుణాచలంలో నవంబరు 24వ తేదీన సద్గురు శ్రీ నాన్నగారి ఆశ్రమంలో కార్తీక దీపం వెలిగించిన శ్రీ కె.యస్.యన్. రాజుగారు, వారి ధర్మపత్ని భారతి



ది॥ 12-11-2007 సోమవారం పాలకొల్లు దాసరి నారాయణరావు మహిళా కళాశాలలో శ్రీ నాన్నగారు ప్రసంగించిన సభలో మాజీ ప్రిన్సిపాల్ పద్మిని, ప్రిన్సిపాల్ వెంకట్రావు, సెక్రటరీ జనార్ధనగుప్త